RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్

ప్రజల గొంతుక - నిజం కోసం.. ఆఫ్ ప్రజలు



రేవంత్ దిమ్మతిరిగే రాజకీయ వ్యూహం

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | సోమవారం, జూన్ 1, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 42 | పేజీలు: 8 | వెల : రూ.1

## ఖర్గేతో భేటీ.. తెలంగాణ రాజకీయాలపై చర్చ



హైదరాబాద్: వాయిస్‌టుడే : హైదరాబాద్ మీదుగా కర్ణాటకలోని గుల్బర్గా వెళ్తున్న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, ప్రభుత్వ సలహాదారు హార్కర వేణుగోపాల్ రావు, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. భేటీ సందర్భంగా పార్టీ బలోపేతం, తెలంగాణలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు, భవిష్యత్ రాజకీయ వ్యూహాలపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడం, పార్టీ శ్రేణులను సమన్వయంతో ముందుకు నడిపించే అంశాలపై జాతీయ నాయకత్వం మార్గనిర్దేశం చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ లక్ష్యాల సాధనలో జాతీయ నాయకత్వం నిరంతరం దిశానిర్దేశం చేస్తోందని పేర్కొన్నారు. తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరూ సమష్టిగా పనిచేయాలని నాయకత్వం సూచించినట్లు వెల్లడించారు.

## కేసీఆర్‌ను ఓడించిన ఘనత బీజేపీదే

### పార్టీ బలోపేతానికి శిక్షణా తరగతులు కీలకం: ఈటెల రాజేందర్

రంగారెడ్డి: వాయిస్ టుడే : రంగారెడ్డి అర్బన్ జిల్లా శిక్షణా సమావేశంలో పాల్గొన్న బీజేపీ జాతీయ నాయకుడు ఈటెల రాజేందర్ పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఎదుగుదల అనేది నిరంతర ప్రక్రియ అని, అందుకోసం శిక్షణా తరగతులు ఎంతో అవసరమని పేర్కొన్నారు. రక్త సంబంధం కంటే వర్గ సంబంధం, పార్టీ సంబంధం గొప్పదని ఆయన అన్నారు. పార్టీ జెండా, సిద్ధాంతం కోసం అనేక మంది త్యాగాలు చేశారని గుర్తు చేశారు. వ్యక్తిగతంగా ఎంత గొప్పవారైనా పార్టీతో కలిసినప్పుడే అది శక్తిగా మారుతుందని చెప్పారు. పార్టీ కార్యకర్తలకు పరిచయాలు, అవకాశాలు, శక్తిని అందిస్తుందని, అదే సమయంలో కార్యకర్తలు కూడా తమ శక్తిని పార్టీకి అంకితం చేయాలని సూచించారు. బూత్ స్థాయి కార్యకర్త నుంచి ప్రధానమంత్రి స్థాయి వరకు ప్రజల మధ్య ఉండే, ప్రజలను ప్రేమించే నాయకత్వం అవసరమని అన్నారు. ఒక నాయకుడు ఎదుగుతున్నప్పుడు ఈర్ష్య పడకుండా ఆనందించాలని, అలాంటి సానుకూల దృక్పథంతోనే పార్టీ లక్ష్యాలు నెరవేరుతాయని పేర్కొన్నారు. పార్టీకి కార్యకర్తలు, కార్యకర్తలకు పార్టీ పరస్పరం ఉపయోగపడే విధానాన్ని "సింబయాటిక్ యాక్టివిటీ"గా అభివర్ణించారు. కిందిస్థాయి నుంచి సామర్థ్యం ఉన్న వారికి నాయకత్వ బాధ్యతలు అప్పగించాలని, పార్టీ సిద్ధాంతాలు ఎంత ముఖ్యమో గెలుపు కూడా

(మిగతా 2వ పేజీలో)



## రైతు డిస్కం పేరుతో విద్యుత్ ప్రైవేటీకరణ కుట్ర: కవిత



హైదరాబాద్, మే 31: వాయిస్ టుడే రైతు డిస్కం పేరుతో కొత్త విద్యుత్ పంపిణీ సంస్థను ఏర్పాటు చేసి, ప్రస్తుతం ఉన్న రెండు డిస్కంలను ప్రైవేటీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రైతులకు ఉచిత విద్యుత్ కొనసాగుతుందా? మోటార్లకు మీటర్లు పెట్టరా? అనే అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగంగా ప్రెస్‌మీట్ నిర్వహించి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. చిట్‌చాట్‌లలో కాకుండా అధికారికంగా ప్రకటించాలని సవాల్ విసిరారు. రైతు డిస్కం ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనను రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) తిరస్కరించాలని కోరిన కవిత, అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళ్లి పోరాడతామని హెచ్చరించారు. ఇప్పటికే తెలంగాణ జాగృతి తరఫున కేసు దాఖలు చేసినట్లు తెలిపారు.

**రైతు వ్యతిరేక విధానాలపై విమర్శలు**

ప్రభుత్వం ఇప్పటివరకు రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, రైతు బీమా వంటి అంశాల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేదని కవిత ఆరోపించారు. ఈ నేపథ్యంలో సీఎం మాటలపై రైతులకు నమ్మకం కలగడం లేదన్నారు.

**ఈఆర్సీ ప్రజాభిప్రాయాలు సేకరించాలి**

రైతు డిస్కం ద్వారా నేరుగా ప్రభావితమయ్యే రైతుల అభిప్రాయాలను ఈఆర్సీ తప్పనిసరిగా తెలుసుకోవాలని కవిత సూచించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో పబ్లిక్ హియరింగ్‌లు నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

**కేంద్ర విద్యుత్ సంస్కరణలపై ఆందోళన**

విద్యుత్ సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విధానాలు చిన్న, మధ్య తరహా సోలార్ ప్యానెల్ తయారీ సంస్థలకు తీవ్ర నష్టం కలిగిస్తాయని కవిత విమర్శించారు. కొత్త నిబంధనల వల్ల పెద్ద కార్పొరేట్ సంస్థలకే లాభం చేకూరుతుందని,

(మిగతా 2వ పేజీలో)



వాయిస్ ఆఫ్ ప్రజలు
సోమవారం, జూన్ 1, 2026

# 420 హామీలు అమలు చేస్తేనే ఎన్నికల్లో పోటీ చేస్తానని రేవంత్ ప్రకటించాలి: కేటీఆర్ సవాల్

హైదరాబాద్: వాయిస్ టుడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల మోటార్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పడం మరో అబద్ధపు ప్రచారమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలు పూర్తిగా అమలు చేస్తేనే ఎన్నికల్లో పోటీ చేస్తానని రేవంత్ రెడ్డి ప్రకటించాలని ఆయన సవాల్ విసిరారు. కంటోన్మెంట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కేటీఆర్ మాట్లాడుతూ, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌ను క్రమంగా ఎత్తివేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 'రైతు డిస్కం' ఏర్పాటు చేయాలని చూస్తోందని ఆరోపించారు.

### రైతు డిస్కం వెనుక కుట్ర ఉందన్న కేటీఆర్

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతులకు మూడు గంటల కరెంట్ చాలు అని చెప్పిన రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చిన తర్వాత అదే ఆలోచనను అమలు చేసేందుకు రైతు డిస్కం తీసుకొస్తున్నారని కేటీఆర్ అన్నారు. రైతుల ఉచిత విద్యుత్‌ను నిలిపివేసేందుకు, మోటార్లకు మీటర్లు అమర్చేందుకు ఈ చర్యలు జరుగుతున్నాయని ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్న ఆయన, ఆ వ్యవస్థను దెబ్బతీసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు.

### కాంగ్రెస్ హామీలపై విమర్శలు

రైతు భరోసా, రుణమాఫీ, ఇళ్ల నిర్మాణం వంటి ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### హైదరాబాద్ అభివృద్ధి బీఆర్ఎస్ హయాంలోనే

హైదరాబాద్ నగరానికి ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, బ్రిడ్జిలు, 20 వేల లీటర్ల ఉచిత తాగునీరు, లక్ష డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, జీవో 58, 59 ద్వారా పేదలకు భూముల కేటాయింపు వంటి అభివృద్ధి కార్యక్రమాలు కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని కేటీఆర్ పేర్కొన్నారు.

### హైడ్రాపై విమర్శలు

కాంగ్రెస్ ప్రభుత్వం 'హైడ్రా' పేరుతో పేదల ఇళ్లను కూల్చివేస్తోందని ఆరోపించిన కేటీఆర్, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.

### కార్యకర్తలకు దిశానిర్దేశం

కంటోన్మెంట్ నియోజకవర్గంలో ప్రస్తుతం ఎన్నికలు లేకపోయినా, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లోకి వెళ్లి పోరాటాలు నిర్వహించాలని పార్టీ కార్యకర్తలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, బీఆర్ఎస్ నాయకులు నివేదిత, మన్నె క్రిశాంక్, గజ్జల నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే: విద్యాసాగర్‌రావు



తిమ్మాపూర్, మే 31 (వాయిస్ టుడే): తెలంగాణలో రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని, కరీంనగర్ కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగరడం అందుకు నాంది అని బీజేపీ సీనియర్ నేత, మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు అన్నారు. తిమ్మాపూర్‌లో నిర్వహించిన బీజేపీ శిక్షణా తరగతుల ముగింపు (సమారోప్) కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, కరీంనగర్‌ను బీజేపీకి బలమైన కేంద్రంగా నిలబెట్టడంలో బండి సంజయ్ పట్టుదలతో పాటు పార్టీ శ్రేణుల కృషి కీలక పాత్ర పోషించిందన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం కార్యకర్తల అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. దేశ ప్రజల్లో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై విశ్వాసం పెరిగిందని, దేశవ్యాప్తంగా బీజేపీ, ఎన్డీఏ కూటమికి వస్తున్న ఫలితాలే అందుకు నిదర్శనమన్నారు. పార్టీ శిక్షణా కార్యక్రమాలు నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు సంస్థాగత బలోపేతానికి దోహదపడతాయని చెప్పారు.

### ప్రతి మండలంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలంలో ఒక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని విద్యాసాగర్ రావు సూచించారు. ఎన్నికల సమయంలో స్కిల్ డెవలప్మెంట్‌కు ప్రాధాన్యత ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ దిశగా ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదని విమర్శించారు. మారుమూల ప్రాంతాల్లోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు అవసరమన్నారు. జీఎంఆర్ వంటి సంస్థలు స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ద్వారా అనేక మంది ఉపాధి పొందుతున్నారని గుర్తు చేశారు. ఈ కేంద్రాలు యువతను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచడంలో కూడా ఉపయోగపడతాయని అన్నారు.

### తెలుగు భాషను పరిరక్షించాలి

తెలుగు భాషకు దేశ భాషల్లో ప్రత్యేక స్థానం ఉందని, దానిని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని విద్యాసాగర్ రావు పేర్కొన్నారు. యునెస్కో మార్గదర్శకాల ప్రకారం ఫిబ్రవరి 21ను అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వేములవాడకు చెందిన పంపకవిని తెలుగు ఆదికవిగా భావిస్తామని, ఆయన విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్య నారాయణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి సెలవులు.. జూన్ 1 నుంచి ఇంటర్ కాలేజీలు ప్రారంభం

హైదరాబాద్, మే 31 (వాయిస్ టుడే): రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు కీలక సమాచారం. సుదీర్ఘ వేసవి సెలవులు నేటితో ముగియనున్నాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కాలేజీలు జూన్ 1 నుంచి పునఃప్రారంభం కానున్నాయి. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు జూన్ 1 నుంచి తరగతులు ప్రారంభం కానున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే విడుదల చేసిన అకడమిక్ క్యాలెండర్‌లో పేర్కొంది. ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కాలేజీలు కొత్త విద్యా సంవత్సరానికి సిద్ధమవుతున్నాయి.

### ఏపీలో మాత్రం జూన్ 6 నుంచి తరగతులు

మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో కూడా జూన్ 1 నుంచే కాలేజీలు ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ, మండే ఎండల తీవ్రత దృష్ట్యా వేసవి సెలవులను ప్రభుత్వం మరికొన్ని రోజులు పొడిగించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కాలేజీలు జూన్ 6 నుంచి ప్రారంభం కానున్నాయి.

### తెలంగాణ ఓపెన్ టెన్త్, ఇంటర్ ఫలితాలు విడుదల

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) నిర్వహించిన ఓపెన్ టెన్త్ (రాజ), ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలను తాజాగా విడుదల చేసింది. పరీక్షలకు హాజరైన విద్యార్థులు తమ అడ్మిషన్ నంబర్ లేదా లాగిన్ వివరాలతో ఫలితాలను పరిశీలించవచ్చు. ఈ ఏడాది ఓపెన్ టెన్త్ పరీక్షలకు 36,863 మంది హాజరుకాగా, 26,542 మంది ఉత్తీర్ణులై 72 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు. అలాగే ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలకు 54,679 మంది హాజరుకాగా, 37,562 మంది ఉత్తీర్ణులై 68.70 శాతం ఉత్తీర్ణత సాధించారు.

### జూన్ 2 నుంచి రీకౌంటింగ్ దరఖాస్తులు

ఫలితాలపై అసంతృప్తి ఉన్న విద్యార్థులు జూన్ 2 నుంచి 7వ తేదీ వరకు రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. పదో తరగతి రీకౌంటింగ్ ఫీజు రూ.350 కాగా, ఇంటర్మీడియట్ రీకౌంటింగ్ ఫీజు రూ.400గా నిర్ణయించినట్లు అధికారులు వెల్లడించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కాలేజీల ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని విద్యాశాఖ సూచించింది.

## కేసీఆర్‌ను ఓడించిన ఘనత బీజేపీదే

అంతే ముఖ్యమని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడినప్పుడే ప్రజలు ఆదరిస్తారని పేర్కొన్నారు. హైడ్రా చర్యలకు వ్యతిరేకంగా, మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇళ్ల కూల్చివేతల అంశంపై బీజేపీ చేసిన పోరాటాన్ని ఉదాహరణగా ప్రస్తావించిన ఆయన, ప్రజల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. పశ్చిమ బెంగాల్‌లో ప్రారంభంలో తక్కువ స్థానాలు వచ్చినప్పటికీ నిరుత్సాహపడకుండా పోరాడి విజయాలు సాధించామని, బెంగాల్ విజయం అఖండ భారతానికి రక్షణగా నిలిచిందని అన్నారు. ప్రజలు అణచివేత పాలనను తిరస్కరించారని వ్యాఖ్యానించారు. తెలంగాణలో కూడా కేసీఆర్ కుటుంబ పాలనను ప్రజలు తిరస్కరించారని పేర్కొన్న ఈటెల రాజేందర్, "కేసీఆర్‌ను ఓడించిన ఘనత భారతీయ జనతా పార్టీదే" అని అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## రైతు డిస్కం పేరుతో విద్యుత్ ప్రైవేటీకరణ కుట్ర: కవిత

చిన్న వ్యాపారులు నష్టపోతారని అన్నారు. పాలమూరు ప్రాజెక్టులో భాగమైన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పనులను దసరా లోపు ప్రారంభించాలని ప్రభుత్వం పై కవిత డిమాండ్ చేశారు. గడువులోగా పనులు ప్రారంభించకపోతే మరుసటి రోజు నుంచే పాదయాత్ర చేపడతానని ప్రకటించారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి చేయి తొలగించాల్సి వచ్చిన ఘటనపై కవిత ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని, చిన్నారి పేరిట రూ.25 లక్షలు డిపాజిట్ చేయాలని డిమాండ్ చేశారు.

# రేవంత్ దిమ్మతిరిగే రాజకీయ వ్యూహం



హైదరాబాద్,మే 31, ( వాయిస్ టుడే) : తెలంగాణ రాజకీయ యవనికపై ఇప్పుడు రేవంత్ రెడ్డి సాహసం సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది. ప్రాంతీయ విభేదాల కుంపట్ల మధ్య, సీమాంధ్ర పాలకులపైన, ఆంధ్రా మూలాలపైన ఒక వర్గం విపరీతమైన ద్వేషాన్ని నూరిపోస్తున్న వేళ.. హైదరాబాద్ నడిబొడ్డున, అమీర్‌పేట చౌరస్తాలో తెలుగుజాతి గర్వించదగ్గ మహానాయకుడు నందమూరి తారకరామారావు విగ్రహం కొలువుదీరింది. రేవంత్ రెడ్డి విమర్శల తుపానులను లెక్కచేయకుండా, స్వపక్షంలోని సొంత గొంతుల అభ్యంతరాలను తొక్కుకుంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విగ్రహాన్ని ఆవిష్కరించి తనేంటో, తన దమ్ము ఏంటో మరోసారి నిరూపించుకున్నారు. ఇది కేవలం ఒక విగ్రహావిష్కరణ కాదు.. తెలంగాణ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేసే రేవంత్ మార్క్ రాజకీయ చాణక్యం.కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా ఉంటూ, ఒకప్పటి ప్రత్యర్థి పార్టీ తెలుగుదేశం వ్యవస్థాపకుడి విగ్రహాన్ని ఆవిష్కరించడం అంటే సామాన్యమైన విషయం కాదు. దీనిపై రాజకీయంగా ఎన్నో విమర్శలు, మరెన్నో అపోహలు సృష్టించే ప్రయత్నం జరిగింది. కానీ, రేవంత్ రెడ్డి వాటన్నింటినీ తనదైన శైలిలో తిప్పికొట్టారు. ఎన్టీఆర్‌ను ఏ ఒక్క ప్రాంతానికో, కులానికో పరిమితం చేయడం అజ్ఞానమే అవుతుందని చాటిచెప్పారు.సమాజంలో అణగారిన వర్గాల కోసం పోరాడిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, పేదల పాలిట పెన్నిధిగా నిలిచిన ఇందిరా గాంధీ సరసన ఎన్టీఆర్‌ను నిలబెట్టి.. ఆయన నిరుపేదల పక్షపాతి అని నినదించారు. అన్నగారు తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక అని, ఆయన్ను ప్రాంతీయ సంకెళ్లతో బంధించలేమని రేవంత్ రెడ్డి భావోద్వేగంగా ప్రకటించిన తీరు.. అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరి గుండెలను తాకింది.ఈ వేదిక సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష బీఆర్ఎస్‌పై, ముఖ్యంగా కేసీఆర్‌పై సంధించిన విమర్శనాస్త్రాలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఎన్టీఆర్ పెట్టిన రాజకీయ భిక్షతో, ఆయన కాళ్ల చెంత రాజకీయ ఓనమాలు నేర్చుకుని, ఈ రోజు ఆ స్థాయికి చేరిన కేసీఆర్ వంటి నాయకులు.. ఇప్పుడు అదే ఎన్టీఆర్‌ను, ఆయన వారసత్వాన్ని విమర్శించడాన్ని రేవంత్ తీవ్రంగా తప్పుబట్టారు. ఎదిగిన కొద్దీ ఒదగాల్సింది పోయి, రాజకీయ జన్మనిచ్చిన నాయకుడినే విస్మరించడం, విమర్శించడం ద్రోహమే అవుతుందన్నారు. తెలంగాణ సమాజంలో కృతజ్ఞతకు, ద్రోహానికి మధ్య ఉన్న తేడాను కళ్లకు కట్టింది. అధికార దాహంతో చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేసిన వారికి ఈ విగ్రహావిష్కరణ ఒక గట్టి చెంపపెట్టుగా నిలిచింది.ఈ విగ్రహావిష్కరణ వెనుక రేవంత్ రెడ్డి కేవలం భావోద్వేగాన్నే నమ్ముకోలేదు.. అత్యంత పదునైన, వ్యూహాత్మక రాజకీయ చాణక్యాన్ని ప్రదర్శించారు. తెలంగాణలో, ముఖ్యంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ఉన్న లక్షలాది మంది తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులను, నందమూరి అభిమానులను కాంగ్రెస్ వైపు తిప్పుకునేలా ఈ సందర్భాన్ని ఆయన మలుచుకున్నారుప్రాంతీయ విభేదాలను పక్కనబెట్టి, తెలుగు వారందరినీ ఒకే తాటిపైకి తెచ్చే మహా నాయకుడిగా తనను తాను ఆవిష్కరించుకున్నారు. అటు సీమాంధ్ర ఓటర్లలో నమ్మకాన్ని పెంచుతూనే, ఇటు తెలంగాణ ఆత్మగౌరవానికి తానే నిజమైన వారసుడినని నిరూపించుకున్నారు. వ్యూహాత్మకంగా ప్రత్యర్థుల నోళ్లు మూయించడంలో రేవంత్ రెడ్డి ఎంతటి సమర్థుడో ఈ ఘటనే సాక్ష్యంసవాళ్లకు ఎదురువెళ్లడం రేవంత్ రెడ్డి నైజం. విమర్శలు వస్తాయని తెలిసి కూడా, అమీర్‌పేట సాక్షిగా అన్నగారి విగ్రహాన్ని నిలబెట్టి, తెలుగుజాతి గుండెల్లో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నారు. భావోద్వేగాలను రగిలిస్తూనే.. లౌక్యంతో, ధైర్యంతో రేవంత్ రెడ్డి వేసిన ఈ అడుగు తెలంగాణ రాజకీయాల్లో సుదీర్ఘకాలం పాటు నిలిచిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇది దమ్మున్న నాయకుడి.. దిమ్మతిరిగే రాజకీయ వ్యూహం

# గ్రేటర్‌లో 15 లక్షల రేషన్ కార్డులు

### సేవల్లో మాత్రం తీవ్ర జాప్యం




హైదరాబాద్,మే 31, ( వాయిస్ టుడే) : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పౌరసరఫరాల శాఖ అధికారుల మధ్య సరైన అవగాహన, సమన్వయం కరువవ్వడం ప్రజా పంపిణీ వ్యవస్థ పై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ ప్రాంతంలో సుమారు 15 లక్షలకు పైగా కుటుంబాలకు చెందిన అరకోటి మంది లబ్ధిదారులకు నిత్యావసరాలను సరఫరా చేసే ప్రక్రియలో పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. చీఫ్ రేషనింగ్ అధికారి కార్యాలయంతో పాటు రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల పౌరసరఫరాల విభాగాలు ఈ పంపిణీలో భాగస్వాములుగా ఉన్నాయి. సన్న బియ్యం, ఇతర నిత్యావసరాల సరఫరాతో పాటు కొత్త కార్డుల జారీ, తప్పుల సవరణ వంటి కీలక బాధ్యతలను ఈ విభాగాలు నిర్వహిస్తున్నాయి. అయితే అధికారుల మధ్య సయోధ్య లేకపోవడం వల్ల నిత్యావసరాల అక్రమ రవాణాకు దారితీస్తోందనే విమర్శలు వస్తున్నాయి. దీనితో పాటు రేషన్ కార్డుల మంజూరు, ధ్రువీకరణ ప్రక్రియల్లో తీవ్ర ఆలస్యం జరుగుతోంది.కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవ ద్వారా వచ్చే దరఖాస్తులను అసిస్టెంట్ సప్లై ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి జిల్లా పౌరసరఫరాల అధికారి ద్వారా సీఆర్వో కార్యాలయానికి పంపించాల్సి ఉంటుంది. కానీ క్షేత్రస్థాయి పరిశీలనలు సకాలంలో పూర్తికాకపోవడంతో కొత్త కార్డుల పంపిణీ నిలిచిపోయింది. ముఖ్యంగా జిల్లాల సరిహద్దుల్లో ఉండే కాలనీల దరఖాస్తులు ఏ అధికారి పరిధిలోకి వస్తాయనే దానిపై స్పష్టత లేకపోవడంతో విచారణలు నెలల తరబడి పెండింగ్‌లోనే ఉండిపోతున్నాయి. ఒక జిల్లాలో పంపిణీ మొదలైనా, పొరుగు జిల్లా పరిధిలోకి వచ్చే ప్రజలకు తమ కార్డులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొంది. సమాచారం కోసం ప్రజలు మీసేవ కేంద్రాలు, పౌరసరఫరాల శాఖ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది.రేషన్ సరుకులు తీసుకోవడానికి కొత్త కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల ప్రజలకు ఇంటి పక్కనే రేషన్ షాపు ఉన్నప్పటికీ, వారి కార్డులు వేరే జిల్లా పరిధిలోకి మారడంతో కిలోమీటర్ల దూరంలో ఉన్న దుకాణాలకు వెళ్లాల్సి వస్తోంది. కార్డుల సంఖ్య పెరిగిన చోట కొత్త దుకాణాలను ఏర్పాటు చేయకపోవడంతో ఉన్న రేషన్ షాపులపైనే విపరీతమైన రద్దీ పెరుగుతోంది. దీనికి తోడు ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ పోస్టుల భర్తీ ప్రక్రియ కూడా నత్తనడకన సాగుతోంది. సరుకుల అక్రమ రవాణాపై ఎవరికి వారు తమ పరిధిలోని అంశం కాదంటూ అధికారులు తప్పించుకుంటున్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబర్లు, గ్రీవెన్స్ సెల్స్ ఉన్నప్పటికీ.. అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో అవి కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రేషన్ కార్డులు , లబ్ధిదారుల గణాంక వివరాలను పరిశీలిస్తే.. మొత్తం నాలుగు జిల్లాల వ్యాప్తంగా 15,90,438 రేషన్ కార్డులు ఉండగా, వాటి ద్వారా 58,37,087 మంది లబ్ధిదారులు నిత్యావసర సరుకులను పొందుతున్నారు. ఇందులో అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలో 8,41,954 కార్డులు, 32,24,963 మంది లబ్ధిదారులు ఉన్నారు. ఆ తర్వాత స్థానంలో ఉన్న మేడ్చల్ జిల్లాలో 4,74,855 రేషన్ కార్డులు ఉండగా, లబ్ధిదారుల సంఖ్య 16,45,039 గా ఉంది. అలాగే రంగారెడ్డి జిల్లా పరిధిలో 2,50,036 కార్డుల ద్వారా 8,83,620 మంది లబ్ధి పొందుతుండగా, అత్యల్పంగా సంగారెడ్డి జిల్లాలో 23,593 రేషన్ కార్డులు, 83,465 మంది లబ్ధిదారులు ఉన్నట్లు పౌరసరఫరాల శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

# ప్రమాదంలో తెలంగాణ అస్తిత్వం






## టీజేఎఫ్ అధ్యక్షుడు అల్లం నారాయణ

## తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాల్సిన సమయం ఆసన్నమైంది

హైదరాబాద్, మే 31 (వాయిస్ టుడే): పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో 12 ఏళ్ల తర్వాత మళ్లీ తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసే కుట్రలు జరుగుతున్నాయని తెలంగాణ జర్నలిస్టుల ఫోరం (టీజేఎఫ్) అధ్యక్షుడు అల్లం నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. టీజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ జర్నలిస్టులు ఘనంగా నివాళులు అర్పించారు. టీజేఎఫ్ ఏర్పాటు అయి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన రజతోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రం విడిపోయి రెండు రాష్ట్రాలు ఏర్పడిన 12 ఏళ్ల తర్వాత కూడా ఆంధ్ర నాయకుల విగ్రహాలను తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో సమైక్యాంధ్ర వాదుల కుట్రలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలను చైతన్యం చేసిన సంస్థ తెలంగాణ జర్నలిస్టుల ఫోరమేనని, మరోసారి తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణలో టీజేఎఫ్ తన పాత్ర పోషించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు.

టీజేఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీమాంధ్ర నేతల ప్రభావంలో పనిచేస్తూ తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. తెలంగాణ అస్తిత్వానికే ప్రమాదం ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులైన వీరులను స్మరించుకుంటూ, తెలంగాణ ఆత్మగౌరవం, స్వాభిమానాన్ని కాపాడేందుకు జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ వ్యవస్థాపక సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు ఎ. రమణకుమార్, కందుకూరి రమేష్‌బాబు, రమేష్ హజారి, యార నవీన్‌కుమార్, గుంటిపల్లి వెంకట్, కడకంచి వెంకటేశ్, ధన్‌రాజ్, రాకేష్ రెడ్డి, బాపురావు, బిజ్జిగిరి శ్రీనివాస్, ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## గోషామహల్ బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

హైదరాబాద్, మే 31: బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్, పార్టీ కమిటీలకు సంబంధించి గోషామహల్ బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. గోషామాహల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆర్.వి. మహేందర్ కుమార్, సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఇన్చార్జిగా నియమించబడ్డటువంటి నాగేందర్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గం లోని ఏడు డివిజన్ల నాయకులు ఉద్యమకారులు మరియు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో పార్టీ నేతలు శంకర్ లాల్ యాదవ్, ఏ వాసుదేవరావు, రమేష్ గుప్తా, నవీన్ వర్మ, సురేష్ ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, బిజిని శ్రీనివాస్, మీసాల క్రాంతి, కొల్లి ప్రదీప్ రాజ్, విష్ణువర్ధన్, శాంతి దేవి, సునీల్ సింగ్, ఎండి సలీం, హుస్సేన్, యాసీన్, శ్రీనివాస్ యాదవ్, ఎర్ర రవి, శ్రీశైలం, సల్మాన్, గణేష్, మహేష్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## ఘనంగా సరోజినీ దేవి ఆసుపత్రిలో తొలి ఫ్లోరెన్స్ నైటింగేల్ సిఎన్ఈ కార్యక్రమం నిర్వహణ

### తెలంగాణ ప్రభుత్వ రంగంలో తొలి కంటిన్యూయింగ్ నర్సింగ్ ఎడ్యుకేషన్ కార్యక్రమం

హైదరాబాద్, మే 31 (వాయిస్ టుడే): ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మ మాసాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని సరోజినీ దేవి కంటి ఆసుపత్రిలో తొలి ఫ్లోరెన్స్ నైటింగేల్ కంటిన్యూయింగ్ నర్సింగ్ ఎడ్యుకేషన్ (జచీజు) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ రంగంలో తెలంగాణ రాష్ట్రంలో ఈ తరహా కార్యక్రమం నిర్వహించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నర్సింగ్ అధికారులకు తెలంగాణ రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ 5 క్రెడిట్ అవర్ పాయింట్లను కేటాయించింది. కార్యక్రమానికి జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం (చీూజదీ) జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సుపర్ణ మహేంద్ర, నర్సింగ్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ విద్యుల్లత, నర్సింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ నిర్మల, సరోజినీ దేవి కంటి ఆసుపత్రి నేత్ర వైద్య విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ మోదిని పంధర్‌పుర్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే ఆసుపత్రికి చెందిన డాక్టర్ మహమ్మద్ ఇబ్రహీం, డాక్టర్ ఎం. నీరజ్, చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ కస్తూరి, డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్ జ్యోతి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన సుమారు 200 మంది సీనియర్ నర్సింగ్ అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. నర్సింగ్ రంగంలో నైపుణ్యాభివృద్ధి, ఆధునిక వైద్య సేవలపై అవగాహన, వృత్తిపరమైన శిక్షణను మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. నర్సింగ్ సిబ్బంది వృత్తిపరమైన సామర్థ్యాలను పెంపొందించడం ద్వారా రోగులకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందించవచ్చని వక్తలు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## అర్హులైన ప్రతీ ఒక్కరూ సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీని సద్వినియోగం చేసుకోవాలి

కత్బుల్లాపూర్ మే 31(వాయిస్ టుడే): అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద లబ్ధిదారులకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను ఈరోజు చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయా డివిజన్లకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఎల్వోసీ పత్రాల అందజేతలో భాగంగా సూరారం డివిజన్ కు చెందిన పమిడిపాటి నాగ లక్ష్మీ కేరాఫ్ పి. రామ చారి రూ.75,000/-(డెబ్బై ఐదు వేల రూపాయలు) మంజూరు కాగా సిఎంసి దుండిగల్ సర్కిల్ పరిధి దుండిగల్ కి చెందిన కుంటి యాదయ్య తండ్రి కె. రామయ్య రూ.2,75,000/- (రెండు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు) మంజూరయ్యాయి.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఎండి.సిద్దిక్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, హెచ్ఏఎల్ బషీరుద్దీన్, లక్ష్మణ్, నాగరాజు చారి, నర్సింగ్, ఖలీమ్, సంధ్యా రాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- శ్రీ విరాట్ విశ్వకర్మ స్వర్ణకార సంఘం, రామంతాపూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షుడు శ్రీ విరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానము, శ్రీనివాసపురం, రామంతాపూర్ లో బాధ్యతలు స్వీకరించిన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. స్వర్ణకారుల సంక్షేమం, వారి వృత్తి అభివృద్ధి, సామాజిక ఐక్యత కోసం సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. సంఘం సభ్యుల ఐక్యతతో సమాజ అభ్యున్నతి సాధ్యమవుతుందని, యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రజా సేవలో భాగంగా ప్రతి వర్గం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం నూతన కార్యవర్గ సభ్యులు, ప్రముఖులు, స్వర్ణకార సంఘ ప్రతినిధులుమరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడలలో నైపుణ్యతను పెంపొందించుకుని జాతీయ స్థాయికి ఎదగాలి

### :- మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్

### సమ్మర్ కోచింగ్ క్యాంప్--2026 ముగింపు వేడుక ఘనంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్



మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) పరిధిలోని ఉప్పల్ జోన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ ( ఎస్ ఎస్ సి )--2026 ముగింపు వేడుక ఆదివారం ఉదయం ఉప్పల్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో పాల్గొన్న విద్యార్థుల మార్చ్‌పాస్ట్‌తో ప్రారంభమై,వారి క్రమశిక్షణ, ఉత్సాహం క్రీడాస్ఫూర్తిని ప్రతిబింబించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాస్ రెడ్డి ఉప్పల్ జోన్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా, సూపరింటెండింగ్ ఇంజనీర్ హరి కిషోర్,డిప్యూటీ కమిషనర్ ఎ. శైలజ,డీఈఈ వెనల్ ఇన్‌చార్జ్ గేమ్స్ ఇన్‌స్పెక్టర్ బి.ఎం. విఘ్నేశ్ యాదవ్,ఏఈ రాజ్‌కుమార్,కాప్రా ఉ నాచారం ఇన్‌చార్జ్ గేమ్స్ ఇన్‌స్పెక్టర్ చి. యోగిత,ఘట్‌కేసర్ ఇన్‌చార్జ్ గేమ్స్ ఇన్‌స్పెక్టర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే క్రీడా విభాగ సిబ్బంది అనిల్, కె. మహేష్, ఎం. మహేష్, రమేష్, గణేష్, అనిల్ రెడ్డి తో పాటు క్యాంప్ విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన అన్ని గౌరవ కోచ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమ్మర్ కోచింగ్ క్యాంప్--2026లో పాల్గొన్న విద్యార్థులందరికీ పాల్గొనిక ధృవపత్రాలు పార్టీ స్పెషన్ సర్టిఫికెట్లు అందజేశారు. అంతర్-కేంద్ర టోర్నమెంట్‌లలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు, పతకాలు ప్రదానం చేసి సత్కరించారు. క్యాంప్ నిర్వహణలో విశేష సేవలందించిన గౌరవ కోచ్‌లకు కూడా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, క్రీడా విభాగం అధికారులు, కోచ్‌లు, సిబ్బంది మరియు విద్యార్థుల కృషిని అభినందిస్తూ, యువ క్రీడాకారులు భవిష్యత్తులో కూడా క్రీడల్లో చురుకుగా పాల్గొని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. చివరగా ఓటు ఆఫ్ థ్యాంక్స్ అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.




## 41వ ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన తెలంగాణ స్టేట్ ప్రోటోకాల్ ఉ కో ఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి

కుత్బుల్లాపూర్ మే 31(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 296 డివిజన్, గగిల్లాపూర్ 214 కాలనీ లో నిర్వహించిన 41వ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గగిల్లాపూర్ 214 కాలనీ వాసులు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మీడియా సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కావలి గణేష్ , షఫీ, శ్రీకర్ రెడ్డి, రౌఫ్, బాబు, జంగీర్, మజీద్ సదర్ , భరత్ రెడ్డి, మౌనిష్ యాదవ్, బికేఆర్ ఫౌండేషన్ సభ్యులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులను పరామర్శించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



కుత్బుల్లాపూర్ మే 31(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ మల్లంపేట్ లోని సాయి బాలాజీ ఎంక్లావ్ నివాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రామ్మోహన్ రావును వారి నివాసంకి వెళ్ళి పరామర్శించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు మరియు ధైర్యంగా ఉండాలని త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.అనంతరం కాలనీలోని కాలనీ సభ్యులు వారు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొన్నారు. మంచినీటి, విద్యుత్తు, చిల్డ్రన్స్ పార్కు మరియు తదితర సమస్యలు పరిష్కరించాలని వారికి తెలియజేశారు. వారు సానుకూలంగా స్పందించి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కేపీ వివేకానంద దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తారని తెలియజేశారు.అనంతరం దుండిగల్ సర్కిల్ దుండిగల్ గ్రామంలో దుండిగల్ గ్రామంలోని బీఆర్ఎస్ నాయకులు వినయ్ వారి నివాసంకి వెళ్ళి పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని, వైద్య నిమిత్తం నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వారికి ధైర్యం చెప్పి వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, జక్కుల శ్రీనివాస యాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, బీఆర్ఎస్ దుండిగల్ సర్కిల్ వైస్ ప్రెసిడెంట్ శామీర్పేట్ రంగయ్య, జనరల్ సెక్రటరీ కొల్తూరు మల్లేష్ ముదిరాజ్, నాయకులు వీరేశ్, మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. దుండిగల్ నివాసులు కుంటి యాదయ్య వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించిన రూ.2,75,000/- ఎల్ఓసి పత్రంను లబ్ధిదారులకు అందజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభిపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారు సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, దుండిగల్ సర్కిల్ బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ శామీర్పేట్ రంగయ్య, మాజీ ఎంపిటిసి మహేష్, మరియు పాల్గొన్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
సోమవారం 1 జూన్ 2026



## ఉప్పల్ వినాయక్ నగర్‌లో రూ.60 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులు

### పరిశీలించిన మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- ఉప్పల్ డివిజన్ వినాయక్ నగర్‌లో రూ.60 లక్షలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆదివారం మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు.ఇటీవల కాలనీల్లో పర్యటించిన సందర్భంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేయిస్తానని ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మొత్తం రూ.60 లక్షలతో డ్రైనేజీ, నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు.రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. "కాలనీవాసులతో కలిసి పనులను పరిశీలించాం. వర్షాకాలం లోపు డ్రైనేజీ పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను కోరుతున్నాం త్వరలోనే సీసీ రోడ్ల నిర్మాణ పనులు కూడా ప్రారంభం కానున్నాయి. ఇచ్చిన మాట ప్రకారం వినాయక్ నగర్‌ను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతాం" అని తెలిపారు.

**ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం - అభివృద్ధే మా లక్ష్యం**

ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్, బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్ రెడ్డి, అలుగుల అనీల్ కుమార్, తోకట రాజు, కంచర్ల శ్రీను, నాగరాజు, కుందానపల్లి బాలరాజు,కుందానపల్లి రాజు, సింగారం వెంకటేష్, కుందానపల్లి భాగ్య, సింగారం అండాలు, మామిళ్ళ పుష్ప, మామిళ్ళ మధు, కుండానపల్లి నరేందర్, యాకరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.ద




## విద్యార్థులపై పెరుగుతున్న ఒత్తిడి తగ్గించాలి

### కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ డిమాండ్

బషీర్ బాగ్ : మే 31 (వాయిస్ టుడే): విద్యార్థులపై పెరుగుతున్న విద్యా, మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు విద్యా వ్యవస్థలో తక్షణ సంస్కరణలు అవసరమని వినియోగదారుల హక్కుల మండలి(సీఆర్ సీ) డిమాండ్ చేసింది. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వికాస్ పాండే , కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ ముజీర్ రోజ్దార్ మాట్లాడారు. విద్యా వాణిజ్యీకరణ, ఇంటిగ్రేటెడ్ కోచింగ్ విధానాలు విద్యార్థులపై తీవ్ర ఒత్తిడిని పెంచుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. విద్య హక్కు చట్టం, జాతీయ విద్యా విధానం-2020, సీబీఎస్ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా ఒత్తిడి రహిత విద్యా వ్యవస్థను అమలు చేయాలని వారు కోరారు. చిన్న వయసులోనే పోటీ పరీక్షల ఒత్తిడి మోపడం వల్ల విద్యార్థుల మానసిక ఆరోగ్యం దెబ్బ తింటోందని అన్నారు. విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. 6 నుంచి 10వ తరగతి వరకు ఐఐటీ-జేఈఈ, నీట్ ఇంటిగ్రేటెడ్ కోచింగ్‌ను నిషేధించి, విద్యా భారం నియంత్రణ, విద్యా వాణిజ్యీకరణపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రతినిధి అవినాష్ బెంజమిన్, ఏపీ రాష్ట్ర కార్యదర్శి శరత్ చంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుంజు జోషువా తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు అంకిత భావంతో సేవలందించే ఉద్యోగులకు తగిన గుర్తింపు

సికింద్రాబాద్, మే 31 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రజలకు అంకిత భావంతో సేవలందించే ఉద్యోగులకు ప్రజల్లో శాశ్వతంగా గుర్తింపు ఉంటుందని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ (అజామాబాద్ డివిజన్)అధ్యక్షుడు పి.ప్రవీణ్ అన్నారు.యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం లైన మాన్ వలబోజు కాళిదాస్ చారి పదవీ విరమణ సన్మాన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వలబోజు కాళిదాసు చారి, పద్మావతి దంపతులను యూనియన్ నాయకులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు ప్రవీణ్ మాట్లాడుతూ వలబోజు కాళిదాసు చారి ఎంతో నిబద్ధతో పనిచేశారని, ఆయన అనుభవాలు, సూచనలు నేటి తరం ఉద్యోగులు తీసుకోవాలు సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి జీ.ఎం.ప్రభాకర్, రీజినల్ ప్రెసిడెంట అంజిరెడ్డి, సత్యషీలా రెడ్డి, బి.గణేష్, కాళీదాస్ చారి సభ్యులు వి.రవితేజ, బాలు ప్రశాంత్, జగదీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ పరిధిలోని కళాశాలలకు సెలవుల పొడిగింపు

సికింద్రాబాద్, మే 31 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో కొనసాగుతున్న తీవ్రమైన ఎండలు, అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని యూజీ, పీజీ కళాశాలలకు వేసవి సెలవులను మరో వారం రోజుల పాటు పొడిగించింది. ఈ మేరకు ఓయూ అకాడమిక్ విభాగం శనివారం సర్క్యులర్ విడుదల చేసింది. వాస్తవానికి మే 31తో ముగియాల్సిన వేసవి సెలవులను జూన్ 6 వరకు పొడిగించినట్లు సర్క్యులర్‌లో పేర్కొన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలోని క్యాంపస్, కాన్స్టిట్యూయెంట్, అనుబంధ కళాశాలలన్నింటికీ ఈ నిర్ణయం వర్తిస్తుందని అధికారులు తెలిపారు. అన్ని కళాశాలలు జూన్ 8 (సోమవారం) నుంచి విద్యా కార్యకలాపాలను పునఃప్రారంభించాలని ఆదేశించారు. సెలవుల పొడిగింపు విషయాన్ని విద్యార్థులు, అధ్యాపకులు, సంబంధిత సిబ్బందికి తెలియజేసి అవసరమైన ఏర్పాట్లు చేయాలని కళాశాలల ప్రిన్సిపాళ్లను కోరారు.

# మాల, 26 ఎస్సీ కులాలకు న్యాయం చేయాలి

### మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోపోజు రమేష్ బాబు



సికింద్రాబాద్, మే 31 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎస్సీ వర్గీకరణ రోస్టర్ పాయింట్ల వలన రిజర్వేషన్లు కోల్పోతున్న మాల, 26 ఎస్సీ కులాలకు న్యాయం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోపోజు రమేష్ బాబు డిమాండ్ చేశారు.హైదరాబాద్ బాగ్ లింగం పల్లి,సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రోస్టర్ పాయింట్లు, మాల, 26 ఎస్సీ కులాలకు అన్యాయంపై రాజకీయ పార్టీలు కుల సంఘాలు ప్రజా సంఘాలుమేధావులతో ఆదివారం మాల మహానాడు ఆధ్వర్యంలోరౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మోత రోహిత్, ఆమ్ ఆద్మీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామ గౌడ్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదమల్ల వెంకటస్వామి, బహుజన ముక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అంసోల్ లక్ష్మణ్, తెలంగాణ ఉద్యమ కారుల సంఘం అధ్యక్షుడు ప్రొపుల్ రామ్ రెడ్డి, పలువురు నాయకులు, హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగామాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోపోజి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన చాలా ఉద్యోగ నోటిఫికేషన్ లో మాల 26 ఎస్సీ కులాలకు ఒక్క జాబు కూడా రాలేదన్నారు.

మాల వర్గానికి,ఎస్సీ జాబితాలోని ఇతర ఉప కులాలకు అన్యాయంజరిగిందన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న రోస్టర్ పాయింట్లు, వర్గీకరణ విధానం వల్ల మాల సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.మాలల జనాభాను తక్కువగాచూపించి, రిజర్వేషన్లలో కోత పెట్టారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని, రోస్టర్ పాయింట్లు సవరించి రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా కేటాయించిన ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకట రాజం సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈశ్వరయ్య రిటైర్డ్ డిఎస్పి జాన్ వెస్లీ మరో డిఎస్పి రిటైర్డ్ దామెర నర్సయ్య మాల జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్ మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు కొండ్ర రాజలింగం మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రాంప్రసాద్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒలికి కృష్ణమూర్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్కాపుడి రామదాస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గాదం నర్సింగరావు జాతీయ కార్యదర్శి వెంగళ యాదగిరి స్టూడెంట్స్ జేఏసీ చైర్మన్ రాహుల్ హైదరాబాద్ జేఏసీ చైర్మన్ బేర బాలకృష్ణ మాల మానాడు అధ్యక్షుడు తాళ్లపల్లి రవి గాయకుడు గోరేటి రమేష్ శ్వేత కొచ్చర్ల కమలారని మాల వెలుగు సంఘం అధ్యక్షుడు కావలి అనంత రాములు తాలూకా అనిల్ దాసరి రమేష్ పాల్గొన్నారు.



## శివ పంచాయతన ఆలయంలో పౌర్ణమి ప్రత్యేక పూజలు, అన్నదానం

### మాజీ బోర్డు ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్..

సికింద్రాబాద్,మే31 (వాయిస్ టుడే ప్రతినిధి): కంటోన్మెంట్ ఆరోవ వార్డు పరిధిలోని సీతారాంపురం సాయి బాబా కాలనీ లోని శివ పంచాయతన నవగ్రహ హనుమాన్ దేవాలయంలో ఆదివారం పౌర్ణమి పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సత్యనారాయణ వ్రతం తో పాటు దాతలు శివ శక్తి సత్యం, సాంబమూర్తి, మహా లక్ష్మీ సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పౌర్ణమి ప్రత్యేక పూజలకు పరిసర ప్రాంతాల లో ని భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాలు తిలకించారు. అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ బోర్డు ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ హాజరై దాతలు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి అన్నదానం ప్రారంభించారు. అలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతి పౌర్ణమికి దాతల సహకారంతో అన్నదానం చేయడం అభినందనీయమని జంపన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సాయిబాబా యాదవ్,కమిటీ సభ్యులు విజయరాజ్, ప్రకాష్, శ్రీకాంత్ రెడ్డి, గోవర్ధన్, పాండు,సత్య నారాయణ, కుమార్, విష్ణు చారి తదితరులు పాల్గొన్నారు.

## దొంతి తిరుపతి రెడ్డి ఘనవిజయం

### ముగిసిన వాకర్స్ ఎన్నికలు

హనుమకొండ, వాయిస్ టుడే: హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్స్ వాకర్స్ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 6 గంటలకు ప్రారంభమైన ఎన్నికలు మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగాయి. మొత్తం 906 మంది వాకర్స్ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు ఎన్నికల్లో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా దొంతి తిరుపతిరెడ్డి తన సమీప అభ్యర్థి ఇనుగాల దేవేందర్ రెడ్డి పై 249 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. ఉపాధ్యక్షుడిగా నాగవల్లి యుగేందర్,కార్యదర్శిగా బిరుదు రఘురామ రాజు,సహాయ కార్యదర్శిగా తాళ్లపల్లి రవీందర్,కోశాధికారిగా ఎస్.ఎ సలీం,కార్యవర్గ సభ్యులుగా ప్రేమలతా,ఆడెపు భాస్కర్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన వాకర్స్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వాకర్స్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బొల్లారం చెక్‌పోస్ట్ వద్ద నూతన బస్ షెల్టర్ ప్రారంభం

### తిరుమలగిరి ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ జి. శంకర్ రాజు

### ప్రయాణికులకు సౌకర్యం.. ట్రాఫిక్ సమస్యలకు చెక్



సికింద్రాబాద్, మే31(వాయిస్ టుడే ప్రతినిధి): ప్రయాణికుల సౌకర్యం, ట్రాఫిక్ నిర్వహణ మెరుగుదల లక్ష్యంగా తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొల్లారం చెక్‌పోస్ట్ వద్ద నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్‌ను శనివారం ప్రారంభించారు. ఈ బస్ షెల్టర్‌ను తిరుమలగిరి ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ జి. శంకర్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్ షెల్టర్ పక్కనే వేసవి కాలంలో ప్రజలకు తాగునీరు అందించేందు కు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కూడా ప్రారంభించారు. ఇంతకు ముందు బస్సులు ప్రధాన రహ దారిపైనే ఆగి ప్రయాణి కులను ఎక్కించడం,దింపడం వల్ల తరచూ ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడేవి. అలాగే బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు ఎండ, వర్షం వంటి వాతావరణ పరిస్థి తుల నుంచి ఇబ్బందులు ఎదుర్కొ నేవారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని బస్ షెల్టర్ నిర్మాణానికి చర్యలు చేపట్టారు.తిరుమలగిరి ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ జి. శంకర్ రాజు మార్గదర్శకత్వంలో ఎస్ఐ ఉగేం దర్, ఏఎస్ఐ రెడ్డి నాయక్, పీసీలు రవికాంత్, సాయి, హోంగార్డులు శ్రీనివాస్ రెడ్డి, మహేష్ నాయక్‌తో పాటు స్థానిక ప్రజల సహకారంతో బస్ షెల్టర్ నిర్మాణం పూర్తి చేశారు.

**బస్సులు రోడ్డు పై ఆగే పరిస్తితి దూరం..**

నూతన బస్ షెల్టర్ అందుబాటు లోకి రావడంతో బస్సులు రహదా రిపై ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించ కుండా సురక్షితంగా ఆగే అవకాశం ఏర్ప డింది. అదే సమయంలో ప్రయాణి కులకు సౌకర్యవంతమైన నిరీక్షణ స్థలం కూడా లభించింది. ఈ ప్రజాహిత కార్యక్రమానికి బొల్లా రం కాంగ్రెస్ నాయకుడు మురళీ యాదవ్,లాల్‌బజార్ ప్రాంత నాయ కుడు బాలరాజు నాయక్ సహకా రం అందించారు.ఈ సందర్భం గా ఏసీపీ శంకర్ రాజు మాట్లాడుతూ, ప్రజల సౌకర్యాలు, రహదారి భద్ర తను మెరుగుపరిచే కార్యక్రమాల్లో ట్రాఫిక్ సిబ్బంది,స్థానిక ప్రజలు కలి సి పనిచేయడం అభినందనీయ మన్నారు.ఇలాంటి భాగస్వామ్య కార్యక్రమాలు ట్రాఫిక్ క్రమశిక్షణ, ప్రజా సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యాలను మరింత మెరుగు పరుస్తాయని పేర్కొన్నారు.

# మినీ చెత్త డంపింగ్ యార్డ్‌ని తలపిస్తున్న జయశంకర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్

**దోమలు, ఈగలు విజృంభిస్తుండడంతో వ్యాధులు ప్రబలుతాయని భయాందోళన చెందుతున్న ప్రజలు.**

**జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం**

కూకట్పల్లి : మే 31(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ జయశంకర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్ పరిధిలోని ప్రజలను పారిశుద్ధ్య సమన్య వెంటాడుతోంది. భరించలేని దుర్వాసనతో మురికి కూపంలా తయారైంది. దోమలు దండయాత్రతో జనం అవస్థలు పడుతున్నా అధికారులకు చీమ కుట్టినట్లు అయినా లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఈ ప్రాంతంలోని వ్యర్థాలను పారిశుద్ధ్య అధికారులు ఇంతవరకు తొలగించలేదు. దీంతో వర్షం పడినప్పుడల్లా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు వాపోతున్నారు. ఎన్టీఆర్ నగర్ కాలనీ మజీద్, బెతెల్ గాస్పల్ చర్చ్ దగ్గర బ్లాక్ నెంబర్ 136,143 వీటి మధ్య ఖాళీ స్థలం పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా చెత్తా చెదారంతో నిండిపోయాయి. జిహెచ్ఎంసి అధికారులు చెత్త కుండీలు ఏర్పాటు చేయకపోవడంతో ఇక్కడ ఖాళీ స్థలంలోనే చెత్త వేస్తున్నారు. దీంతో ఈ ప్రాంతం మినీ చెత్త డంపింగ్ యార్డ్ ని తలపిస్తోంది. పారిశుద్ధ్య నిర్వహణ లోపంతో కాలనీల్లోని డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. రాత్రి అయితే చాలు దోమల బెడదతో కాలనీవాసులు హడలిపోతున్నారు. చిన్నపిల్లలు, పెద్దవాళ్లు కూడా అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. వీధుల్లోని చెత్తను శుభ్రం చేసే సిబ్బంది కరవయ్యారు. ఎన్టీఆర్ నగర్ మజీద్, బెతెల్ గాస్పల్ చర్చ్ దగ్గర అలాగే బ్లాక్ నెంబర్ 136, 143 మధ్యలోని చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసినా అర్జీలు పెట్టుకున్నా ఫలితం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక రాత్రి అయితే చాలు దోమల బెడదతో కాలనీవాసులు హడలిపోతున్నారు. దీనికి తోడు కుక్కలు, పందులు, గేదెలు చెత్తను చిందరవందర చేసేస్తుండడంతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్గంధం రాజ్యమేలుతోంది. దీనికి తోడు దోమలు, ఈగలు విజృంభిస్తుండడంతో అంటువ్యాధులు, జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రహదారులపైకి చెత్తాచెదారం చేరడంతో ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. కాగా కొంతమంది నివాసితులు తమ ఇళ్లలోని చెత్తను ఖాళీ స్థలం ఉన్న బ్లాక్ మధ్యలో వేసేస్తుండడంతో అవి వ్యర్థాలతో పేరుకుపోతున్నాయి. జిహెచ్ఎంసి అధికారులు పర్మినెంట్ పారిశుధ్య కార్మికులతో చెత్త లేకుండా శుభ్రం చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారం కాకపోగా మరింత జఠిలమవుతోందని జయశంకర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు వాపోతున్నారు. జిహెచ్ అధికారులు ప్రజల గోడును ఆలకించి, చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఇక్కడి స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.

# ప్రొఫెసర్ నాగేశ్వర్ నోరు అదుపులో పెట్టుకోవాలి

**తెలంగాణలో జనసేన పార్టీ బలపడుతున్నది కాబట్టే పవన్ కళ్యాణ్‌ను టార్గెట్ చేస్తున్నారు**

**తెలంగాణ ద్రోహులందరు ఒక్కటైనా పవన్ కళ్యాణ్ ను ఏమీ చేయలేరు.**

**జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి ఘాటు విమర్శలు**

కరీంనగర్,మే31(వాయిస్ టుడే): తెలంగాణలో జనసేన పార్టీ రోజు రోజుకు ప్రజల్లో ఆదరణ పెరిగి బలపడుతున్నది కాబట్టే ఓర్చుకోలేని ప్రొఫెసర్ నాగేశ్వర్ మరియు ఆయన తొత్తులు కొంతమంది లెఫ్ట్ పార్టీల సానుభూతిపరులు,అర్బన్ నక్సలైట్లలందరు ఒక్కటై జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.తెలంగాణ చౌక్ లో కళ్యాణ్ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బేతి మహేందర్ రెడ్డి,కందుల రాజీ రెడ్డి ప్రొఫెసర్ నాగేశ్వర్ చిత్ర పటంపై చెప్పులతో కొట్టి చిత్రపటాన్ని తగలబెట్టారు.ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకున్నట్టు నటించి ఆయన తొత్తులైన అర్బన్ నక్సలైట్లు,లెఫ్ట్ పార్టీల సానుభూతిపరులు,తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని ఉద్యమ ద్రోహులు,సనాతన హైందవ ధర్మ వ్యతిరేకులందరు ప్రణాళిక ప్రకారం పవన్ కళ్యాణ్ పై దుష్ప్రచారం చేయడం,వ్యక్తిగత దూషణలు చేయడం లాంటివి చేస్తున్నారని వాటన్నింటిని తిప్పికొట్టడానికి జనసైనికులు సిద్ధంగా ఉన్నారని, రాబోయే రోజుల్లో ఇలాంటి లెఫ్ట్ భావజాలం గల వ్యక్తులను జనసైనికులు ఉరికించి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని బేతి మహేందర్ రెడ్డి హెచ్చరించారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై ఎన్ని కుట్రలు,కుతంత్రాలు చేసిన ఆయనను ఏమీ చేయలేరని,రాబోయే రోజుల్లో తెలంగాణలో జరిగే అన్ని ఎన్నికల్లో పోటీ చేస్తుందనే విషయాన్ని జీర్ణించుకోలేక ఇలాంటి తప్పుడు ప్రచారాలు,వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని, వీటన్నింటిని తిప్పి కొట్టేందుకు జనసైనికులు సిద్ధంగా ఉన్నారని జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్, కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ కందుల రాజీ రెడ్డి,వొడ్నల రాజు,కాసా రాజు, పొన్నాల తిరుపతి,కళ్యాణ్ సేన కరీంనగర్ సభ్యులు సామ చరణ్ రెడ్డి, గూడూరి రామ్,యశ్వంత్రావ్,నాయిని రవి వర్మ, రాకేష్, మల్లయ్య, శ్రీనివాస్ రావు, కళ్ళేపెల్లి సాత్విక్, హర్ష, శ్రీనివాస్, శివాజీ,సురేష్, ప్రవీణ్, శ్రీధర్, అభిషేక్, హరీష్, సృజన్ పాల్గొన్నారు.



# కైతలాపూర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను స్థానిక నిరుపేదలు, విలేకరులకు కేటాయించాలి



**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కూకట్ పల్లి : మే 31(వాయిస్ టుడే): కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనూ చౌదరిని కలిసి కూకట్పల్లి నియోజకవర్గంలోని కైతలాపూర్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను స్థానిక నిరుపేదలకు, అలాగే నియోజకవర్గానికి చెందిన పత్రికా విలేకరులకు కేటాయించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇటీవల అమృత్‌నగర్ తండా వాసులకు చెందిన 62 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన ఇళ్లను స్థానిక అర్హులైన నిరుపేద కుటుంబాలకు కేటాయించడంతో పాటు, సమాజానికి సేవలందిస్తున్న పత్రికా విలేకరులకు కూడా ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు నిజమైన అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, సీనియర్ నాయకుడు తులసిరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజల సుభిక్షంగా ఉండాలంటే అభివృద్ధే ధ్యేయం

**- భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్**

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి చెందడం ఖాయం... మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్**



(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి):- ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజలో ఉందని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రజలకు పలు సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ పాలన ఉద్దేశం అని, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఎన్నో చేస్తున్నామని భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్ లు అన్నారు. ఇందులో భాగంగా ఆదివారం రోజు 30వ వార్డు పహడినగర్ లో తాగునీటి సమస్య పరిష్కారానికి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ బోరు పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాలతో, అవార్డు కౌన్సిలర్ ఎండి.లయిక్ అహ్మద్ ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ "వార్డులో నీటి కొరత తీర్చేందుకు బోరు వేశామని,ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే మా లక్ష్యం" అని ఆమె అన్నారు. వార్డ్ కౌన్సిలర్ లయిక్ అహ్మద్ మాట్లాడుతూ వేసవికాలం దృష్టి లో ఉంచుకొని బోరు వేయించినందుకు గౌరవ శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి, మున్సిపల్ చైర్పర్సన్,వైస్ చైర్ పర్సన్ మున్సిపల్ కమిషనర్ డిఇఇకి వార్డ్ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. 30ఫీట్లకే మంచినీరు రావడంపై కౌన్సిలర్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ అహ్మద్,ఎండి.జబ్బర్,రామాచారి అహ్మద్ బబ్బు,ఎండి.బషీర్,మహబూబ్, మన్సూర్, సల్మాన్ ఖాన్, జహంగీర్,సుల్తాన,ఎండి.అరిఫ్, స్థానికులు, వార్డ్ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.




# ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించి ఆదర్శంగా నిలిచిన మోడల్ స్కూల్ విద్యార్థులు

**విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ హార్జీత్ కౌర్**

చిగురుమామిడి, మే 31 (వాయిస్ ఆఫ్ ప్రజలు): గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం పట్టుదల, కృషి, సరైన మార్గదర్శకత్వంతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని తెలంగాణ ప్రభుత్వ మోడల్ స్కూల్, చిన్న ముల్కనూర్ విద్యార్థులు మరోసారి నిరూపించారు. ఇటీవల ప్రకటించిన రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) బాసర ట్రిపుల్ ఐటీ ప్రవేశాల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనబర్చి సీట్లు సాధించడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. పాఠశాలలో విద్యను అభ్యసించిన ఏ. యశ్వంత్ రెడ్డి, బి. సాత్విక్ రెడ్డి, కంది శ్రీనిక రెడ్డి తమ ప్రతిభాపాటవాలతో ఆర్జీయూకేటీ బాసరలో ప్రవేశాలు పొందారు. వీరి విజయం విద్యార్థుల నిరంతర శ్రమ, అంకితభావం, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి నిదర్శనంగా నిలిచింది.

ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, గ్రామీణ విద్యార్థులు జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకోగలరని ఈ విజయాలు చాటిచెబుతున్నాయి. విద్యార్థులు సాధించిన ఈ ఘనత పాఠశాల ఖ్యాతిని మరింత పెంచడమే కాకుండా, ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తోందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ హార్జీత్ కౌర్ మాట్లాడుతూ, విద్యార్థులు సాధించిన విజయం పాఠశాలకు గర్వకారణమని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల, లక్ష్యసాధన పట్ల నిబద్ధత ఉంటే ఏ విద్యార్థి అయినా ఉన్నత శిఖరాలను అధిరోహించగలడని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఈ విశిష్ట విజయం చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్ చరిత్రలో మరో మైలురాయిగా నిలవడంతో పాటు, గ్రామీణ ప్రాంత యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలిచింది. అనంతరం ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించి, వారి విజయాన్ని సన్మానించింది. ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి విద్యాపరంగా రాణించాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు.



# మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ముస్లిం ఫకీర్ బీసీ ఈ-4 సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నాచారం (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ముస్లిం ఫకీర్ బీసీ ఈ-4 సంక్షేమ సంఘం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నూతన కమిటీని రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ అధ్యక్షులు మహమ్మద్ సలీం అధ్యక్షతన, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ మసూద్ అలీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు షేక్ ఫక్రుద్దీన్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఫరీద్ సమక్షంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా నాచారం బాబానగర్‌కు చెందిన మహమ్మద్ యూనూస్‌ను, ఉపాధ్యక్షులుగా మౌలాలికి చెందిన మహమ్మద్ ఖాసిం, అడ్డగుట్టకు చెందిన మహమ్మద్ ఇబ్రహీంను ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మౌలాలికి చెందిన మహమ్మద్ జాంగీర్, ప్రధాన కార్యదర్శిగా అస్మత్‌పేటకు చెందిన మహమ్మద్ షరీఫ్ బాధ్యతలు చేపట్టనున్నారు. అదేవిధంగా కార్యదర్శులుగా షాపూర్‌కు చెందిన మహమ్మద్ సలీం, వసీంలను, కోశాధికారిగా మహమ్మద్ రియాజ్‌ను నియమించారు. సలహాదారులుగా మహమ్మద్ చాంద్ పాషా, మహమ్మద్ మదార్‌లను, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎం.డి. ఖదీర్, అన్వర్, జాంగీర్‌లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను రాష్ట్ర నాయకులు అభినందించి, ముస్లిం ఫకీర్ బీసీ ఈ-4 వర్గాల సంక్షేమం, హక్కుల సాధన కోసం సమష్టిగా కృషి చేయాలని సూచించారు. జిల్లాలో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనాన్ని ఏర్పాటు చేయాలి

**:- తెలంగాణా జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు షానూర్ డిమాండ్**

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా అన్నారు. ఆదివారం రోజున టీ జె ఏ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల కోసం ప్రభుత్వం స్థలాన్ని కేటాయించి ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మించి ఇవ్వాలని కోరారు.ఇప్పటివరకు జిల్లా లో ప్రెస్ క్లబ్ భవనం లేకపోవడం చాలా దారుణమని అన్నారు. జిల్లా కేంద్రం మరియు వివిధ మండల జర్నలిస్టుల సమస్యలను వివరించడానికి ఒక వేదిక లేకపోవడం వల్ల జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే,అధికారులు దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న జిల్లా ఉపాధ్యక్షులు ఖదీర్,రెహమాన్,జిల్లా ప్రచార కార్యదర్శి సిరిల్,సభ్యులు అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.



# శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా జ్యేష్ఠ పౌర్ణమి యజ్ఞం

కరీంనగర్,మే31(వాయిస్ టుడే): స్థానిక సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో జ్యేష్ఠ పౌర్ణమి సందర్భంగా సరస్వతీ యజ్ఞం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ యజ్ఞంలో సింగం విజయ గణేష్, మోర శ్వేత రణధీర్,పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మరియు పులల శ్యామ్ పాల్గొన్నారు.నందగిరి రామకృష్ణ యజ్ఞాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ మాట్లాడుతూ జ్యేష్ఠ పౌర్ణమి యొక్క విశిష్టతను వివరించారు. భారతీయ సంస్కృతిలో పౌర్ణమి తిథికి ప్రత్యేక ప్రాధాన్యం ఉందని, ముఖ్యంగా అధిక జ్యేష్ఠ మాస పౌర్ణమి రోజున యజ్ఞాలు, దానధర్మాలు,ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వలన శారీరక,మానసిక,ఆధ్యాత్మిక శ్రేయస్సు కలుగుతుందని తెలిపారు. యజ్ఞం ద్వారా వాతావరణ శుద్ధి, సత్సంకల్పాల వికాసం,కుటుంబ మరియు సమాజ శ్రేయస్సు సిద్ధిస్తాయని,ప్రకృతి సమతుల్యతకు కూడా యజ్ఞాలు దోహదపడతాయని పేర్కొన్నారు.భారతీయ ఋషులు అందించిన యజ్ఞ సంస్కృతిని ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపు నిచ్చారు.



# సుడా రెండేళ్ల ప్రగతి అద్భుతం

**రెండేళ్ల ప్రగతిపై జూన్ 1 నుండి జూన్ 15 వరకు పక్షోత్సవాలు**

**త్వరలో కమర్షియల్ బిల్డింగు, ఐడీఎస్ఎంటి అందుబాటులోకి**

**30 కోట్లతో అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు,హైమాస్ట్ లైట్లు,స్ట్రీట్ లైట్లు కూడళ్ల సుందరీకరణ**

**జూన్ 15 న సుడా ప్రగతిపై నివేదిక విడుదల: సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

కరీంనగర్, మే31(వాయిస్ టుడే): శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రెండేళ్లలో అద్భుతమైన ప్రగతి సాధించిందని మునుపెన్నడూ లేనంతగా అభివృద్ధి జరిగిందని రాబోయే రోజుల్లో ఇంకా మరింత ముందుకు సాగుతుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వెల్లడించారు.ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే 183 పనులకు గాను కోట్లతో రోడ్లు డ్రైనేజీలు,స్ట్రీట్ లైట్లు,హైమాస్ లైట్లు, కూడళ్ల సుందరీకరణ తదితర పనులు చేపట్టామని సుడాకు గతంలో గజం జాగ కూడా లేదని 800 గజాలలో 5 కోట్లతో కమర్షియల్ బిల్డింగ్ నిర్మిస్తున్నామని 20 సంవత్సరాల క్రితం కట్టి వదిలేసిన ఐడిఎస్ఎంటి మురికి కూపమై అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని దాన్ని కోటిన్నరతో అభివృద్ధి చేసి ఇప్పుడు త్వరలో అందుబాటులోకి తీసుకరాబోతున్నామని టవర్ ఏరియాకు వచ్చే వారికి 100 కార్లు 300 బైకులు పార్కింగ్ చేసుకోవడానికి అందుబాటులోకి వస్తుందని 40 షెట్టర్లు ఆధునీకరించామని వాటిని అద్దెకిస్తామని ఐడిఎస్ఎంటి వెనుక కోటి ఇరవై లక్షలతో ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు టెండర్లు పిలిచామని త్వరలో శంకుస్థాపన చేస్తామని రాజీవ్ చౌక్ ను సుందరీకరించి 9 ఫీట్ల రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహం ఏర్పాటు చేశామని తెలిపారు. త్వరలో ముఖ్య అతిథులచే శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు ఉంటాయని నరేందర్ రెడ్డి అన్నారు. జూన్ 1 నుండి జూన్ 15 వరకు సుడా ప్రగతి పై పక్షోత్సవాలు నిర్వహిస్తామని అందులో భాగంగా ప్రతి రోజు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఉంటాయని ఏడున్నర కోట్ల నూతన పనులకు టెండర్లు పిలిచామని అవి కూడా త్వరలో శంఖుస్థాపన చేస్తామని అన్నారు.ఈ పక్షోత్సవాలలో అందరినీ భాగస్వాములను చేస్తామని రాబోయే రోజుల్లో ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎండి తాజ్,చాడగొండ బుచ్చిరెడ్డి,టేల భూమయ్య,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,గుడిపాటి రమణారెడ్డి,మిర్యాల శ్రీధర్ రెడ్డి,జువ్వాడి అమరేందర్ రావు,కుర్ర పోచయ్య,దండి రవీందర్, జీడి రమేష్,మాసుంఖాన్,బషీర్, ఖలీల్,హనీఫ్,అంజయ్యపాల్గొన్నారు.

# అగ్నివీర్‌గా గౌరారం యువకుడి ఎంపిక



వాయిస్ టుడే ప్రతినిధి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో: కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన శ్రీ రాముల శ్రీకాంత్ భారత సైన్యంలో అగ్నివీర్‌గా ఎంపికయ్యాడు. కృషి, పట్టుదలతో సాధించిన ఈ విజయంపై గ్రామస్థులు, యువకులు హర్షం వ్యక్తం చేశారు. శ్రీకాంత్ దేశసేవకు ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణమని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా గౌరారం గ్రామ సర్పంచ్ లోకినేని హనుమంత్ రావు అగ్ని వీరుగా ఎంపికైన శ్రీకాంత్ కు అభినందించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యువకులు పోటీ తత్వంతో పట్టుదలతో ముందుకు సాగుతూ మంచి ఉన్నత స్థానంలో ఎదగాలని గ్రామంలో యువతకు సూచించారు.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
సోమవారం 1 జూన్ 2026



## కవిత సమక్షంలో తెలంగాణ రక్షణ సేనలో చేరికలు

కరీంనగర్, మే31(వాయిస్ టుడే): రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేన పార్టీ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.కరీంనగర్ జిల్లా శాతవాహన యునివర్సిటీ జెఎసి అధ్యక్షుడు టిఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు చెన్నమల్ల చైతన్య, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గుగులోతు దివ్య,చింతకుంట మాజీ వార్డ్ సభ్యుడు గుర్రం సత్యం గౌడ్, బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు లింగంపల్లి శ్రీనివాస్ లతోపాటు పలువురు విద్యార్థి యువజన,మహిళ నాయకురాళ్ళు హైదరాబాద్ లోని కేంద్ర కార్యాలయంలో కరీంనగర్ జిల్లా బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ ఆద్వర్యంలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి కవిత కండువాలు కప్పి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతు డిస్కం ఏర్పాటు చేసి మిగతా రెండు డిస్కంలు ప్రైవేట్ పరం చేసే కుట్ర చేస్తుందని ఉచిత విద్యుత్ తీసేసి మోటార్లకు మీటర్లు పెట్టే ప్రయత్నం ముఖ్యమంత్రి చేస్తున్నాడని.రైతులకు నష్టం చేసే రైతు డిస్కంకు ఈఆర్సీ ఎట్టి పరిస్థితుల్లో పర్మిషన్ ఇవ్వొద్దని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఒకవేళ పర్మిషన్ ఇస్తే సుప్రీంకోర్టుకు వెళ్లైనా సరే దాన్ని అడ్డుకుంటామన్నారు.కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో చేస్తున్న కుట్రలకు రాష్ట్ర సర్కార్ వత్తాసు పలుకుతోందని కవిత అన్నారు.మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో ఉచిత విద్య, ఉచిత వైద్యం కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు లాకావత్ రూప్ సింగ్, లింగంపల్లి నాగరాజు, మల్లారెడ్డి,బుడిగె పర్శారం గౌడ్, శ్రీనివాస్ గౌడ్,బండ అశోక్, కొండపాక రాకేష్ రెడ్డి, సబ్బునాగరాజు, నాగునురి రమేష్ చారి,పూజ పాల్గొన్నారు.




## భారతీయ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా పప్పుల సురేష్ నియామకం

కరీంనగర్, మే31(వాయిస్ టుడే): భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ సంఘమైన భారతీయ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా బిఎమ్ఎస్ నాయకులు పప్పుల సురేష్ నియమితులయ్యారు.కార్మిక ఉద్యమంలో ఆయనకున్న అనుభవం,అంకితభావం,గుర్తిస్తూ సంఘం రాష్ట్ర సంఘటన కార్యదర్శి రామ్మోహన్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూర్పు రాంరెడ్డి ఈ కీలక బాధ్యతలను అప్పగించారు.మెడికల్ రిప్రజెంటేటివ్‌లు,దేసల్స్ రిప్రజెంటేటివ్‌లు మరియు ఫార్మా రంగ ఉద్యోగులు నేడు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. పెరుగుతున్న పనిభారం,ఉద్యోగ భద్రత లేకపోవడం, లక్ష్యాల పేరుతో మానసిక ఒత్తిళ్లు,కార్మిక చట్టాల అమలులో లోపాలు వంటి అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర ఉద్యమాన్ని నిర్మించేందుకు పప్పుల సురేష్ కృషి చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణే నా ప్రధాన లక్ష్యం.రాష్ట్రంలోని ప్రతి మెడికల్ మరియు సేల్స్ ఉద్యోగికి బిఎమ్ఎస్ఆర్యు అండగా నిలుస్తుంది.సంఘటిత శక్తితో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, వారి గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన హక్కులను సాధించేందుకు నిరంతరం పోరాడుతాముఅని పేర్కొన్నారు. పప్పుల సురేష్ నియామకంపై రాష్ట్రవ్యాప్తంగా బిఎమ్ఎస్ నాయకులు,కార్మిక సంఘ ప్రతినిధులు,మెడికల్ మరియు సేల్స్ రంగ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.ఆయన నాయకత్వంలో బిఎమ్ఎస్ఆర్యు మరింత బలోపేతమై ఉద్యోగుల సంక్షేమం కోసం సమర్థవంతంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ నియామకానికి సహకరించిన బిఎమ్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కలాల్ శ్రీనివాస్,రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.




## కరీంనగర్‌లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహణ

కరీంనగర్, మే31(వాయిస్ టుడే): తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు గంగినిపల్లి అరుణ అధ్యక్షతన జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు.సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం రజిని కుమార్ యాదవ్ మాట్లాడుతూ కరీంనగర్ వంటి ప్రధాన నగరానికి ఇప్పటివరకు ఐటీ పార్క్ రాకపోవడం పాలక పార్టీల వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.బీజేపీ, బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు ప్రజల ముందు ప్రత్యర్థులుగా కనిపించినా, తమ రాజకీయ మరియు ఆర్థిక ప్రయోజనాల విషయంలో ఒక్కటవుతాయని విమర్శించారు. బీసీలు,ఎస్సీలు,ఎస్టీలు,మైనారిటీలు మరియు అణగారిన వర్గాలకు రాజకీయ అవకాశాలు దక్కకుండా చేస్తున్న వ్యవస్థను మార్చేందుకే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆవిర్భవించిందన్నారు.తెలంగాణలో బీసీ రాజ్యాధికారం సాధించే వరకు పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. పార్టీ సిద్ధాంతాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లి తెలంగాణ రాజ్యాధికార పార్టీని ప్రజల ఉద్యమంగా తీర్చిదిద్దాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.జిల్లా అధ్యక్షురాలు గంగినిపల్లి అరుణ మాట్లాడుతూ నూతనంగా పార్టీ పదవుల బాధ్యతలు స్వీకరించిన నాయకులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.పార్టీ ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ బీసీ రాజ్య సాధన కోసం మరింత కష్టపడి పనిచేయాలని కోరారు.రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పార్టీని మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని,ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేసి జిల్లాలో బలమైన పార్టీ నిర్మాణానికి నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా,మండల స్థాయి నాయకులు, మహిళా నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా 'పాడి రైతు భరోసా' భీమా పథకం

### హుస్నాబాద్‌లో 27 మంది లబ్ధిదారులకు రూ.13.50 లక్షల చెక్కుల పంపిణీ

### ప్రతి ఇంటా ఒక గేదెను పెంచి ఆర్థికంగా ఎదగాలి : కరీంనగర్ డెయిరీ చైర్మన్ చెలిమెడ రాజేశ్వర్‌రావు



చిగురుమామిడి, మే 31 (వాయిస్ ఆఫ్ ప్రజలు): పాల ఉత్పత్తిదారుల సంక్షేమం, పాడి రైతు కుటుంబాల ఆర్థిక భద్రతే లక్ష్యంగా కరీంనగర్ డెయిరీ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'పాడి రైతు భరోసా భీమా పథకం' రైతు కుటుంబాలకు అండగా నిలుస్తోందని కరీంనగర్ డెయిరీ చైర్మన్ చెలిమెడ రాజేశ్వర్‌రావు అన్నారు. రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకుని అదనపు ఆదాయం పొందాలని, ప్రతి ఇంటా కనీసం ఒక గేదెను పెంచుకునే దిశగా ముందుకు సాగాలని ఆయన సూచించారు. హుస్నాబాద్‌లో సోమవారం కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో హుస్నాబాద్ చిల్లింగ్ సెంటర్ పరిధికి చెందిన 27 మంది లబ్ధిదారులకు రూ.13 లక్షల 50 వేల విలువైన పాడి రైతు భరోసా చెక్కులను చైర్మన్ రాజేశ్వర్‌రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులను అభినందిస్తూ, డెయిరీ రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, పాడి రైతు భరోసా పథకం ద్వారా పాల ఉత్పత్తిదారుడు సంవత్సరానికి కేవలం రూ.250 ప్రీమియం చెల్లిస్తే, భార్య లేదా భర్త మరణించిన సందర్భంలో వారి కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. అనుకోని పరిస్థితుల్లో రైతు కుటుంబాలకు ఈ పథకం భరోసాగా నిలుస్తోందని వివరించారు. అంతేకాకుండా, పాల ఉత్పత్తిదారుల పిల్లల విద్యాభివృద్ధికి కూడా డెయిరీ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. పాడి రైతు భరోసా పథకంలో భాగంగా 9వ, 10వ తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.800 చొప్పున స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నట్లు వెల్లడించారు. రైతు కుటుంబాల ఆర్థికాభివృద్ధితో పాటు వారి పిల్లల విద్యాభివృద్ధికి తోడ్పడటమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమన్నారు.

కరీంనగర్ డెయిరీ ఏ ఒక్కరి సొంత సంస్థ కాదని, లక్ష మంది పాడి రైతు కుటుంబాల సమిష్టి సంస్థ అని రాజేశ్వర్‌రావు స్పష్టం చేశారు. రైతుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న డెయిరీ రాష్ట్రంలో ఆదర్శ సంస్థగా నిలుస్తోందని పేర్కొన్నారు. డెయిరీ పరిధిలో ఎక్కడైనా అవినీతి, అక్రమాలు జరిగితే ప్రశ్నించే స్వేచ్ఛ రైతులకు ఉందని, పారదర్శక పాలనకు కరీంనగర్ డెయిరీ కట్టుబడి ఉందని తెలిపారు. "మరణం ఎవరికి చెప్పి రాదు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకే ఈ పథకాన్ని ప్రవేశపెట్టాం. ప్రతి పాల ఉత్పత్తిదారుడు తప్పనిసరిగా రూ.250 చెల్లించి పాడి రైతు భరోసా పథకంలో చేరాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

పాడి రైతుల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని అమలు చేస్తున్న ఈ భీమా పథకం రైతు కుటుంబాలకు ఆర్థిక భద్రతను కల్పించడమే కాకుండా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడుతున్నదని పలువురు అభిప్రాయపడ్డారు. రైతు సంక్షేమం కోసం కరీంనగర్ డెయిరీ చేపడుతున్న కార్యక్రమాలు ఇతర సహకార సంస్థలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డెయిరీ బోర్డు డైరెక్టర్లు అంతం నారాయణరెడ్డి, కన్నబోయిన రవీందర్, మేనేజర్లు కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చింతపూల నాగయ్య, అసిస్టెంట్ మేనేజర్ సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, సూపర్‌వైజర్లు సిరా కరుణాకర్‌రెడ్డి, సీతారవి, భాస్కర్‌రెడ్డి, వీరస్వామి, అప్పాల మల్లయ్య, హుస్నాబాద్ పాలకేంద్రం అధ్యక్షుడు కాయిత బాల్‌రెడ్డి, సుందరగిరి పాలకేంద్రం అధ్యక్షుడు పిట్టల తిరుపతి, రామంచ పాలకేంద్రం అధ్యక్షుడు కూతురు మల్లారెడ్డితో పాటు ఆంజనేయులు, వెంకటస్వామి, పాల ఉత్పత్తిదారులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ముగిసిన కరీంనగర్ బిజెపి శిక్షణ తరగతులు

### 2 రోజులు 12 సెషన్స్

కరీంనగర్, మే32(వాయిస్ టుడే): బిజెపి కీలక నేతల దిశా నిర్దేశంతో కరీంనగర్ జిల్లా బిజెపి ప్రశిక్షణ తరగతులు ముగిశాయి. కరీంనగర్ బిజెపిలో వివిధ స్థాయిలో రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గస్థాయి పనిచేస్తున్న కార్యకర్తలునాయకుల కోసం తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ (ఎల్ఎండి )లో గల శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ న మహా అభియాన్ పేరుతో శిక్షణ తరగతులు ప్రారంభించింది. శిక్షణా తరగతులలో 346 మంది పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు. బిజెపిరాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు శిక్షణ తరగతులను ప్రారంభించి పార్టీ సిద్ధాంతాలు,కేంద్ర ప్రభుత్వ పథకాలు, సంస్థాగత బలోపేతం,భవిష్యత్తు రాజకీయ కార్యాచరణపై దిశా నిర్దేశం చేశారు.పార్టీనీ మరింత బలోపేతం చేసే దిశలో 12 కీలక అంశాలపై బిజెపి రాష్ట్ర ముఖ్య కీలక నేతలు అయ్యంగారీ ప్రభాకర్ రెడ్డి,దేవకి వాసుదేవరావు,అల్జాపూర్ శ్రీనివాస్, బండారి శాంతి కుమార్,రాణి రుద్రమ, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి,పోరెడ్డి కిషోర్, రంజిత్ మోహన్,మురళీధర్ రావు, కడగంచి రమేష్,కరీంనగర్ ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ భాను జి ల ద్వారా పార్టీ శ్రేణులకుశిక్షణ ఇచ్చారు.ఒక్కో అంశంపైబిజెపి ముఖ్య నేతలు ప్రసంగించారు.పార్టీ ఆవిర్భావం,సిద్ధాంతం,లక్ష్యాలు, అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని ఎలా ఎదుర్కోవాలి.? అధికారంలోకి రావాలంటే ఏమి చేయాలి..? పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడం ఎలా.? ప్రజాక్షేత్రంలో ఏయే కార్యక్రమాలు చేపట్టాలి..? అనే ప్రధాన అంశాలే ఎజెండాగా బిజెపి రెండు రోజుల శిక్షణ తరగతులు జరిగాయి.శిక్షణ తరగతుల ముగింపు (సమరోప్) కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ గవర్నర్ సి. హెచ్ .విద్యాసాగర్ రావు హాజరై మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాన్ని భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకవెళ్లి, పార్టీ నీ మరింత విస్తరించడానికి కృషిచేయాలన్నారు.శిక్షణ కార్యక్రమాల్లో చెప్పిన విషయాలను, అంశాలను ఆచరించి బిజెపినీ బలమైన శక్తిగా తీర్చిదిద్ది, సమాజంలో మంచి నాయకులుగా, కార్యకర్తలుగా రాణించాలని ఆకాంక్షించారు.శిక్షణా తరగతుల్లో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి,మేయర్ కోలగని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు,రాష్ట్ర నాయకులు గుగ్గిలపు రమేష్,మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , మాడ వెంకటరెడ్డి,బత్తుల లక్ష్మీనారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి,రంగు భాస్కరాచారి,గుర్రాల వెంకట్ రెడ్డి, సాయిని మల్లేశం,ఎర్రబెల్లి సంపత్ రావు,పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు,ప్రశిక్షణ కమిటీ బాధ్యులు గుజ్జ శ్రీనివాస్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,చింతం శ్రీనివాస్,మేకల ప్రభాకర్ యాదవ్, పుప్పాల రఘు,దండు కొమురయ్య, కార్పొరేటర్లు,సర్పంచులు,ప్రజా ప్రతినిధులు,మండలాల,జోన్ అధ్యక్షులు,వివిధ మోర్చా బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల జీతాల్లో కోతలు విధించడం సరికాదు

### తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం



తొర్రూరు, మే 31 వాయిస్ టుడే : హెల్త్ కార్డుల జారీవిషయంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మానుకోట జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు జంజి రాల నాగరాజు , గుడిబోయిన గోపికృష్ణ మాట్లాడుతూ హెల్త్ కార్డుల పేరుమీద ప్రభుత్వం విధివిధానాలు ప్రకటించకుండానే హాస్పిటల్స్ తో సమావేశం జరుపకుండానే ఉపాధ్యాయ సంఘాలకి హెల్త్ కార్డ్స్ నామ్స్ తెలియజేయకుండానే ఉపాధ్యాయుల నుండి వసూలు చేసే ప్రీమియం రక్షణ ఉపాధ్యాయులని మోసగించే విధంగా ఉపాధ్యాయులకి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అధికారికంగా కార్డులు జారీ చేయకుండా హెల్త్ కార్డు యొక్క విధి విధానాలు విడుదల చేయకుండా ఉపాధ్యాయుల జీతభత్యాలనుండి హెల్త్ కార్డు ప్రీమియం పేరుతో జీతాలలో కోత విధించడం సమంజసం కాదని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ప్రభుత్వం ఉపాధ్యాయుల నుండి వసూలు చేసిన ప్రీమియం ని వెనుకకి పంపుతూ అధికారికంగా కార్డులు జారీ వేసిన తర్వాత విధివిధానాలు విడుదల చేసిన తర్వాత ప్రీమియం సంబంధించిన డబ్బులు జీతాల నుండి కోత విధిస్తే సరైన విధంగా ఉంటుందని తెలియజేయడమైనది ప్రభుత్వం ఈ స్కీం ఇష్టం లేని వారికి స్కీము నుండి మినహాయింపు ఇవ్వాలి భార్య భర్తలు ఇద్దరు ఉద్యోగులైనప్పుడు ఒకరి నుండి మాత్రమే ప్రీమియం వసూలు చేయాలి యువతి యువకులకి హెల్త్ కార్డు వర్తించే విధంగా 25 నుండి 35 సంవత్సరాలకు వయోపరిమితి పెంచాలి అదేవిధంగా ఒకే రకమైనటువంటి ప్రీమియమును సీనియర్ , జూనియర్ తేడా లేకుండా అందరూ ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రీమియం చెల్లింపు వర్తింపజేసే విధంగా విధానం ఉండాలని కోరారు.

# తెలుగు జాతి ఆత్మగౌరవం ఎన్టీఆర్ : మంత్రి తుమ్మల



ఖమ్మం , మే 31( వాయిస్ టుడే): తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత నందమూరి తారక రామారావు అని, ఆయన చూపిన సేవా స్ఫూర్తితో సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఖమ్మంలోని స్వర్ణభారతి కమ్మవారి కళ్యాణ మండపంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి హాజరైన మంత్రి మాట్లాడుతూ, ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదని, తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత అని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆయన అమలు చేసిన పథకాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని, సామాజిక బాధ్యతతో కమ్మ మహాజన సంఘం చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని మంత్రి తెలిపారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజానికి మరింత మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ శిబిరంలో కాన్సర్, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, చర్మవ్యాధులు, నేత్ర, స్త్రీరోగ, శిశు, ఈఎన్‌టీ, యూరాలజీ, న్యూరో తదితర విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులు సేవలు అందించారు. అలాగే రక్తపరీక్షలు, షుగర్, బీపీ, ఈసీజీ, ఎక్స్‌రే, మామోగ్రామ్ తదితర వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలకు కాన్సర్ నిర్ధారణ పరీక్షల కోసం అత్యంత విలువైన వాహనాలను, పరికరాలను సంఘం సభ్యులు బత్తినేని ప్రకాష్ సమకూర్చారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. శిబిరం విజయవంతం కావడంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఖమ్మం శాఖ, కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్, వైద్యులు, దాతలు, స్వచ్ఛంద సేవకులు అందించిన సహకారం ప్రశంసనీయమని మంత్రి అన్నారు. కార్యక్రమం నిర్వహించిన కమ్మ మహాజన సంఘం ప్రతినిధులను మంత్రి అభినందించగా, శిబిరం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ మేయర్ నీరజ, తుమ్మల యుగంధర్ కమ్మ మహాజన సంఘం అధ్యక్షుడు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము, ఉపాధ్యక్షురాలు కర్నాటి రమాదేవి, సహాయ కార్యదర్శి వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, నల్లమల ఆనంద్, మేదరమెట్ల స్వరూపరాణి, డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, కోలేటి నవీన్, నంబూరి ప్రసాద్, తాళ్లూరి మురళీకృష్ణ, బండి రవికుమార్, బతినేని ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఏర్పడినా.. సాకారం కాని కలలు

## మరో పోరాటానికి సమాయత్తం అవుతున్న ఉద్యమకారులు

### బత్తుల సోమయ్య



ఖమ్మం , మే 31 ( వాయిస్ టుడే): దశాబ్దాల పాటు జరిగిన పోరాటాలు, ఉద్యమాలు కేవలం భౌతిక తెలంగాణ కోసం కాదని .., సామాజిక తెలంగాణ కోసమే అని సుదీర్ఘ పోరాటాలు సాగాయని..,, ప్రస్తుతం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా.. తెలంగాణ ప్రజల కలలు ఏమాత్ర సాకారం చెందలేదు..ఈ సమయంలో మరో పోరాటానికి తెలంగాణ ఉద్యమకారులు సమాయత్తం అవుతున్నారు. 1956 నాటి సమయంలో భాష ప్రాతిపాదికన పై ఆంధ్రా ప్రాంతంలో తెలంగాణ ను విలీనం చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ అవతరించిందని, ఈ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు ముందు ఫజల్ అలీ కమీషన్ చెప్పినా వినకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పచ్చజెండా ఊపారు. దక్కన్ ప్రాంతంలో హైదరాబాద్ సంస్థానం తన ప్రత్యేక భాష, సంస్కృతి, సాంప్రదాయం, అస్తిత్వం అంశంలో ఒక ప్రత్యేకత కలిగి ఉన్న ఆంధ్ర విలీనంతో వీటి ఉనికికి బీటలు వారడం ప్రారంభమైంది. తెలంగాణ ప్రజలు వీరోచిత పోరాటానికి ప్రసిద్ధులు. తెలంగాణలో నిజాం కాలంలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఇందుకు మంచి ఉదాహరణ ఆంధ్ర– తెలంగాణ విలీనంతో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెద్ద మనుషుల ఒప్పందం అమలు కాకుండా కొందరి కుట్రలు కారణంగా, మరికొందరు వివక్షతల ప్రవర్తన మూలంగా తెలంగాణ పోరాటం ఉద్యమం ఆవిర్భవించింది. అనేక దశాబ్దాల పాటు సాగిన ఈ పోరాటం, ఉద్యమం సందర్భంగా అంతర్ లీనంగా... మన ఉద్యోగాలు, మన నిధులు, మన నియామకాలు, మన నీళ్లు, ప్రధాన అంశాలుగా తెరపైకి వచ్చాయి. ఆంధ్రా లాబీ ఈ పోరాటాలను, ఉద్యమాలను తీవ్రంగా అణచివేస్తూ వచ్చాయి. స్వరాష్ట్రం కోసం 1200 మంది బలిదానాలు చేసుకుంటే చూడలేక...ఎట్టకేలకు సోనియా గాంధీ మూలంగా ఆ నాటి యూపీఏ ప్రభుత్వం 2014 జూన్ 2వ తేదీన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు మొగ్గు చూపింది. అప్పటికి కూడా ఆంధ్రా లాబీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడకుండా శత విధాలుగా ప్రయత్నాలు సాగించింది. పార్లమెంట్ లో కూడా అడ్డుకోవడానికి తెగించింది. ఆకరికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. తొలి రెండు దఫాలు టీఆర్ఎస్ (బీఆర్ఎస్)తెలంగాణ ప్రభుత్వ పాలక పార్టీగా వ్యవహరించింది. నిన్నటి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ లో ప్రభుత్వాన్ని ఏర్పరచింది. సుమారు 13 సంవత్సరాలు కావస్తోంది.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించి తెలంగాణ ప్రజల ఆకాంక్షలు , వారి కలలు, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినప్పటికీ నెరవేరక పోవడం విచారకరం. తెలంగాణ పోరాటాన్ని, ఉద్యమాన్ని పరిహసించడమే కాకుండా వ్యతిరేకించడంతో పాటు దాడులు చేసినవారు, దాడులు చేయించిన వారు ఆ నాటి తెలంగాణ ద్రోహులు గత ప్రభుత్వంలోను, నేటి ప్రభుత్వంలో మంత్రులుగా కీలకమైన ఇతర పదవులలో కొనసాగుతుండడం మన దౌర్భాగ్యం. తెలంగాణ ఏర్పాటులో ప్రజలకు కదిలించడంలో వారిని అవగాహన పేర్చడంలో నిత్యం పోరాట యోధులుగా వ్యవహరించిన కీలక పాత్రధారులు మన తెలంగాణ ఉద్యమకారులు. ఈ ఉద్యమకారుల అంశంలో తొలి అధికారపార్టీ, ప్రస్తుత అధికార పార్టీలు ఇచ్చిన హామీల విషయంలో చిత్తశుద్ధి గాని, ఏ విధమైన హామీ ఇచ్చామని ఇంగితం కూడా లేకుండా వ్యవహరించడం అత్యంత గర్హనీయ విషయం. తొలిసారి 1969వ దశకంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆమరణ నిరాహార దీక్షలు ప్రారంభం కావడం.., ఇక్కడే తొలి ప్రాణత్యాగం కూడా జరగడం.. ఆ నాటి పోరాటం ఉద్యమం సందర్భంగా 300పై చిలుకు ప్రాణాలు కోల్పోవడం మలి దశ పోరాటంలో కూడా ఇదే విధంగా కొందరు తెలంగాణ కోసం అమరులు అవ్వడం జరిగాయి. ఇలాంటి త్యాగాలు చేసిన.., లేదా అమరులైన వారి కుటుంబాలకు తొలిదశ ఉద్యమంలో మిగిలి ఉన్న కొందరికి మలి దశ సందర్భంగా ఇంకా ఆశలు పెట్టుకుని బ్రతుకులు ఈడుస్తున్న ఉద్యమకారులకు తెలంగాణ ఫలాలు దక్కక పోవడం.. ఇదే తెలంగాణను అణచడానికి.., ఏ నాడు జై తెలంగాణ అని కూడా అనని వారికి ఈ రెండు పార్టీలు అందలం ఎక్కించడం.. నేపథ్యంలో తెలంగాణ ఉద్యమకారులు మరో పోరాటానికి, ఉద్యమానికి సమాయత్తం కావల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ నాడు టీఆర్ఎస్ గెలుపులో.., ప్రస్తుత కాంగ్రెస్ గెలుపులో ప్రధాన పాత్రధారులు తెలంగాణ ఉద్యమకారులు. వీరి విషయంలో ఆ నాటి ప్రభుత్వం, ఈ నాటి ప్రభుత్వం కూడా నిర్లక్ష్య దోరణి వహించడం.. , తల్లిపాలు తాగిన రొమ్మునే గుద్దడం వంటిది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధనే లక్ష్యంగా సాగిన పోరాటాలు , ఉద్యమాలు, త్యాగాలు, ఆత్మ బలిదానాల స్ఫూర్తితో మన తెలంగాణ ఉద్యమకారులు మరో పోరాటానికి సిద్ధం కాకుంటే మన హక్కులు నెరవేర్చబడవు. కాబట్టి మరోసారి జరిగే పోరాటం, ఉద్యమంలో తెలంగాణ ఉద్యమకారులకు అన్ని వర్గాల ప్రజలు సంఘీభావం తెలపాలి. అప్పుడే సామన్య ప్రజల కలలు సాకారం చెందుతాయి. సామాజిక తెలంగాణ , బంగారు తెలంగాణ ఏర్పడుతుంది. బడుగు బలహీన వర్గాలకు రాజకీయ, సామాజిక సాధికారత లభ్యమవుతుంది.

## ఆస్తి కోసం తండ్రి పై కుమారుడు దాడి




వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా మే 31 జడ్చర్ల /నవాబుపేట్ : ఆస్తి కోసం తండ్రిపై కన్న కుమారుడు దాడి చేసిన సంఘటన కొండాపూర్ లో చోటుచేసుకుంది.ఏఎస్ఐ జనార్ధన్, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన పోకల కృష్ణయ్య(70)అనే వ్యక్తికి సంతానం ఇద్దరు కుమారులు,ఒక కూతురు కలరు.పెద్ద కుమారుడు లక్ష్మణ్ కుమార్,చిన్న కుమారుడు శ్రీనివాస్,కూతురికి వివాహం చేయడం జరిగింది.కృష్ణయ్య తను కష్టపడి సంపాదించిన 6కోట్ల విలువచేసే ఆస్తులను,బంగారము,వెండి,నగదును కుమారులు ఇద్దరికీ సమానంగా పంపకాలు చేశాడు.కానీ తన పెద్ద కుమారుడైన లక్ష్మణ్ కుమార్ జిల్లా కేంద్రం మహబూబ్ నగర్ లో నివాసం ఉంటూ తరచు ఆస్తి విషయమై తండ్రితో గొడవ పడుతుండేవాడు,తన తండ్రి కృష్ణయ్య పేరు మీద ఉన్న భూమిని,నగదును తనకి ఇవ్వాలంటూ,ఇవ్వకుంటే చంపేస్తానని లక్ష్మణ్ కుమార్ బెదిరించేవాడు.ఈ నేపథ్యంలో లక్ష్మణ్ కుమార్ తన తల్లి సరస్వతికి మాయ మాటలు చెప్పి గత కొన్ని సంవత్సరాలుగా తండ్రి దగ్గర ఉండకుండా తన దగ్గరనే ఉండేలా చేశాడు.ఇదే క్రమంలో ఈనెల 30వ,తేదీన లక్ష్మణ్ కుమార్ మహబూబ్ నగర్ నుండి తన తల్లి సరస్వతి,తన స్నేహితునితో కలిసి కొండాపూర్ గ్రామానికి తన తండ్రి వద్దకు వచ్చి ఆస్తి విషయమై గొడవకు దిగాడు.తండ్రి ఇంటి వద్దనున్న సీసీ కెమెరాలను ధ్వంసం చేసి,తండ్రి కృష్ణయ్యను ఇంటిలోని గదిలో బంధించి లక్ష్మణ్ కుమార్ తన తల్లి సరస్వతి,అతని స్నేహితుడు ముగ్గురు సామూహికంగా కృష్ణయ్యను నానా బూతులు తిడుతూ డబ్బులు ఇవ్వాలంటూ,డబ్బులు ఇవ్వకుంటే చంపేస్తామంటూ,భయభ్రాంతులకు గురిచేస్తూ,కృష్ణయ్యను విచక్షణ రైతంగా బెల్టుతో దాడి చేయడం జరిగింది.కృష్ణయ్య దెబ్బల బాధలు తాళలేక గట్టిగా అరవడంతో చుట్టుపక్కల వారు వచ్చి ముగ్గురి నుండి కృష్ణయ్యను విడిపించడం జరిగింది.దీంతో కృష్ణయ్యకు శరీరం పైన కందిన గాయాలు అయ్యాయి.భయాందోళనకు గురైన కృష్ణయ్య తన పైన దాడి చేసిన తన పెద్ద కుమారుడు లక్ష్మణ్ కుమార్,భార్య సరస్వతి,కుమారుని స్నేహితుని పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకొని,తన పెద్ద కుమారుడు నుండి తనకు ప్రాణహాని ఉందని,తనకు రక్షణ కల్పించాలని శనివారం పోలీసులను ఆశ్రయించి,ఫిర్యాదు చేయడం జరిగింది.కృష్ణయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ జనార్దన్ తెలిపారు.



## ఘనంగా టీ యూ డబ్ల్యూ జే రజతోత్సవాలు

మిర్యాలగూడ మే 31 (వాయిస్ టుడే): తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో పురుడు పోసుకున్నది (టీ యూ డబ్ల్యూ జే) తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం 143 అని మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు జంగా లక్ష్మణ్ యాదవ్ అన్నారు. ఆదివారం టీ యూ డబ్ల్యూ జే రజతోత్సవ వేడుకలు పురస్కరించుకొని మిర్యాలగూడ అమరవీరుల స్తూపం వద్ద జర్నలిస్టు ప్రతినిధులు కొవొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ అమరుల త్యాగాలను స్మరిస్తూ తెలంగాణ పునర్నిర్మాణంలో జర్నలిస్టులు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. టీ యూ డబ్ల్యూ జే స్థాపించి 25 ఏండ్లు పూర్తయిన సందర్భంగా వేలాది మంది జర్నలిస్టులను ఏకం చేసి భవిష్యత్తు లక్ష్య నిర్దేశనం చేసుకుంటూ ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని వారి పాత్రను పాలకులు గుర్తించి తగిన ప్రతినిధ్యం కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సి ఉద్యోగుల సంఘ అధ్యక్షులు మాద్గుల శ్రీనివాస్, వీ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు అహ్మద్ ఖాన్, బీసీ సంఘ నాయకులు బంటు వెంకటేశ్వర్లు, జర్నలిస్ట్ సంఘ ప్రతినిధులు అన్నెబోయిన మట్టయ్య, ఎం ఎన్ రెడ్డి, విరిగినేని లక్ష్మణ్, బొంగారాల మట్టయ్య, దశరథ నాయక్, అమరారపు తిరుమలేష్ కందుకూరు సుదర్శన్, మంద లక్ష్మణ్, తెలంగాణ ఉద్యమ కళాకారులు నకిరేకంటి కిరణ్, వేణు, క్రాంతి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ మోడల్ హైస్కూల్లో 3 దశాబ్దాల తర్వాత గురుశిష్యుల ఆత్మీయ సమ్మేళనం

నాగార్జునసాగర్ మే 31 (వాయిస్ టుడే) : కాలం ఎంత గడిచినా చిన్ననాటి స్నేహాలు, గురుశిష్యుల అనుబంధం చెక్కుచెదరవని మరోసారి రుజువైంది. 1996–1997 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన ప్రభుత్వ మోడల్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి సందడి చేశారు. సరిగ్గా 30 ఏళ్ల తర్వాత ఒకే గొడుగు కిందకు చేరిన ఆనాటి క్లాస్‌మేట్స్ కళ్లల్లో ఆనందం తాండవించింది. "ఏంట్రా ఇంకా అలానే ఉన్నావ్" అంటూ ఒకరినొకరు పలకరించుకుంటూ గతంలోకి వెళ్లిపోయారు. టీచర్ రాగానే లేచి నిలబడే అలవాటు, బెంచ్ కొట్టే చప్పుడు, లంచ్ షేరింగ్... ప్రతి జ్ఞాపకం మళ్లీ సజీవమైంది. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఆనాటి ఉపాధ్యాయుల రాక. తమ శిష్యులను చూసి గురువులు కూడా ఉద్వేగానికి లోనయ్యారు. **విచ్చేసిన గురువులు:** రవీందర్ రెడ్డి, బిక్ష రెడ్డి, తిరుమలగిరి సాగర్, ఎంఈఓ శ్రీనివాస్, ప్రభుత్వ మోడల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శేషు, రిటైర్డ్ టీచర్ అఫ్జల్ బేగం, అహల్య. విద్యార్థులంతా గురువులకు పూలమాలలు వేసి, కాళ్లకు నమస్కరించి వారి ఆశీస్సులు పొందారు. "మీరు నేర్పిన పాఠాలే మా జీవితానికి పునాది" అంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమ్మేళనంలో విద్యార్థుల్లో నందికొండ మున్సిపల్ కౌన్సిలర్ ఇర్ల రామకృష్ణతో పాటు వివిధ రంగాల్లో స్థిరపడిన తోటి విద్యార్థులు పాల్గొన్నారు. హోదాలు, పదవులు పక్కనపెట్టి అందరూ మళ్లీ విద్యార్థులుగానే మారిపోయారు. అందరూ కలిసి గ్రూప్ ఫోటోలు దిగారు భవిష్యత్‌లో ప్రతి ఏటా ఇలాంటి సమ్మేళనం నిర్వహించుకోవాలని తీర్మానించారు. మూడు దశాబ్దాల తర్వాత జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళనం గురుశిష్యుల బంధం ఎంత గొప్పదో, స్నేహం ఎంత స్వచ్ఛమైనదో చాటి చెప్పింది.

## ఇంద్రమ్మ ఇళ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### పిట్లం సర్పంచ్ చంద్రశేఖర్



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి): కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఇంద్రమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పిట్లం గ్రామ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు ఇంద్రమ్మ ఇళ్ల పథకం ఒక వరమని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని సొంతింటి కలను సాకారం చేసుకోవాలని సూచించారు. నూతన గృహాన్ని నిర్మించుకున్న కుటుంబ సభ్యులను సర్పంచ్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అవేజ్ బెగ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం మండల అధ్యక్షుడు బుర్రెం బాలరాజ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 2 ఆర్టీసీ అపాయింట్మెంట్ డేగా ప్రకటించాలి



తొర్రూరు, మే 31 వాయిస్ టుడే : జూన్ 2 ను ఆర్టీసీ అపాయింట్మెంట్ డే గా ప్రకటించాలని ఆర్టీసీ జేఏసీ చైర్మన్ జిలుకర యాదగిరి కోరారు. ఈమేరకు ఆదివారం డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఎర్ర బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ జూన్ 2 వరకు అపాయింట్మెంట్ డే గా ప్రకటిస్తామని ప్రభుత్వం ప్రకటించిన మేరకు అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ళు పూర్తయినా ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విస్మరించిందన్నారు ఆర్టీసీని ప్రభుత్వంలో వెంటనే విలీనం చేయాలని డిమాండ్ చేశారు, ఎలక్ట్రికల్ ప్రైవేట్ బస్సులను రద్దుచేసి ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సులను కొనుగోలు చేయాలని, కార్మికులకు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు మల్లికార్జున్, ఎంకే రావు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

### ఆంజనేయ స్వామి గుడి మక్తల్ పెద్ద చెరువు కట్ట దగ్గర భక్తులకు అన్నదానం

మక్తల్ మే 31 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అధిక జ్యేష్ఠ మాసం పౌర్ణమి సందర్భంగా అధికమాసంలో దానాలు చేయడం వలన పుణ్యం లభిస్తుందని, అటు దాతలకు మరియు సేవకర్తలకు రెట్టింపు పుణ్యం లభిస్తుందని మన పురాణాలు చెబుతున్నాయి. అందులో భాగంగా మక్తల్ పెద్ద చెరువు కట్ట దగ్గర గల ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర శ్రీ కృష్ణ ఆటోమోటివ్స్ సోనాలిక ట్రాక్టర్ డీలర్ నారయణపేట మరియు వాసవి ఆటోమొబైల్ మక్తల్ యాజమాన్యం అశోక్ రెడ్డి, శ్రీకాంత్ మరియు కీ. శె. శ్రీమతి బిలకంటి విజయ గౌరీ వారి భర్త శ్రీ బిలకంటి రాజేశ్వరయ్య వారి ఆశీస్సులతో బిలకంటి సృజన రామకృష్ణ వారి సహకారంతో సుమారు 500 మందికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని,ప్రతి పౌర్ణమి నాడు చెరువు కట్ట దగ్గర మధ్యాహ్నం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. అన్ని దానాల కన్న అన్నదానం చేస్తే ఎంతో పుణ్యం లభిస్తుందని ఆలయ పూజారి అంబరీష్ తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి పట్టణ ప్రజలు, చుట్టుపక్కల కాలనీవాసులు, అటు రోడ్డు మార్గం నుండి వెళ్లే భక్తులు, నిత్య సేవాకర్తలు విచ్చేసి జయప్రదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అంజన్ ప్రసాద్, దేవరింటి నరసింహారెడ్డి, డి. సురేందర్, రాజు, రవి, కమిటీ యువకులు,వాసవి క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ నాగరాజ్,వాసవి క్లబ్ అధ్యక్షులు మేడిశెట్టి హరికృష్ణ, సూర్య ఆంజనేయులు, జయనంద్, కావలి శ్రీహరి, మామిళ్ల బుగ్గప్ప, గోపి,ఎం. కిరణ్, మెకానిక్ కాంతు, శ్రీనివాస్, భక్తులు, మహిళలు, పురుషులు, యువకులు,చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



మక్తల్ మే 31 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ మండలం లింగంపల్లి గ్రామంలో 1వ తేదీ సోమవారం రోజు వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి, లింగంపల్లి సర్పంచ్, కాంగ్రెస్ నాయకుల సహకారంతో పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో లింగంపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి వ్యవస్థాపకులు అల్కూరి రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మక్తల్ మండలంలోని లింగంపల్లి పరిసర ప్రాంతాల ప్రజలు... ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కంటి సమస్యలున్న వారికి వైద్యులు సూచించిన మేరకు ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించడంతోపాటు ఉచిత భోజన, రవాణా ఖర్చులు, ఉచిత మందులను సైతం అందజేయడం జరుగుతుందని అన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
సోమవారం 1 జూన్ 2026



## నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం ఎస్సై వేణుగోపాల్

### పదవి విరమణ సమావేశంలో సిఐ రంజిత్ రావు

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా మే-31 వాయిస్ టుడే : నిబద్ధత ఆత్మవిశ్వాసం క్రమశిక్షణతో ఎస్సైగా నిర్వహించిన వేణుగోపాల్ సేవలు మరువలేనివని సీఐ రంజిత్ రావ్ అన్నారు. ఆదివారం పదవి విరమణ సందర్భంగా స్థానిక సర్కిల్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి ఎస్ఐ వేణుగోపాల్ చేసిన సేవలు గుర్తుతెచ్చుకున్నారు. ఈ సందర్భంగా సిఐ రంజిత్ రావు ఎస్సై చంద్రకుమార్ వేణుగోపాల్ కు పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ రంజిత్ రావు మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రతి పోలీస్ ఫిట్నెస్ కలిగి ఉండాలని, విధి నిర్వహణలో క్రమశిక్షణ నిబద్ధతతో, నైపుణ్యత కలిగి ఉండాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎస్సై వేణుగోపాల్ అధికారుల ఆదేశాలను తూచ, తప్పకుండా పాటించేవాడని తెలిపారు. విధి నిర్వహణలో పోలీసులు కేవలం తన డ్యూటీ కాకుండా మిగతా అన్ని విధులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. శేష జీవితంలో వేణుగోపాల్ సంతోషంతో గడపాలని కోరారు. ఎస్సై చంద్రకుమార్ మాట్లాడుతూ ఎస్సై వేణుగోపాల్ సేవా భావం కలిగిన వ్యక్తిత్వం, అందరిని కలుపు పోయే వ్యక్తిత్వం కలవాడని, పని భారంతో ఉంటే ఎస్సై వేణుగోపాల్ కు బాధ్యతలు అప్పజెప్పేవాడినని,ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. వేణుగోపాల్ ప్రతి దరఖాస్తు కు న్యాయం చేయాలన్న పట్టుదల ఉండేవాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది మహిళ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



## కాంగ్రెస్ సేవాదళ్ జెండా ఆవిష్కరణ

### జహిరాబాద్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా

ఝరాసంగంమే 31 (వాయిస్ టుడే): జహీరాబాద్ మండలంలోని రాయిపల్లి-డి గ్రామంలో కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అస్మా. పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీమతి అస్మా. మాట్లాడుతూ, కాంగ్రెస్ సేవాదళ్ పార్టీకి క్రమశిక్షణ కలిగిన శక్తిగా నిలుస్తోందని అన్నారు. పార్టీ కార్యకర్తలు, యువతలో క్రమశిక్షణ, ఐక్యత, సేవా స్ఫూర్తిని బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ సేవాదళ్ జెండాను ఆవిష్కరించి, గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యకర్తలు స్థానిక సమస్యలపై చర్చించడంతో పాటు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవాదళ్ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ శకుంతల, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మధు, సేవాదళ్ సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి వాజిద్ పాషా, సేవాదళ్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేష్, నాయకులు అలెక్సాండర్, మౌలానా, పెంటప్ప, చిన్న, పాపయ్య, మల్లన్న పటేల్, కాలప్ప, అశోక్ తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.ం



## వెంకట్రాములకు నివాళులర్పించిన సిద్ధార్థ

వేములపల్లి మే 31 (వాయిస్ టుడే ) వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన దేశ బోయిన వెంకట్ రాములు (77) మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వెంకట్ రాములు జీవితాంతం ప్రజల కోసం కృషి చేశారని కొనియాడారు. అట్టడుగు ప్రజల కోసం అండగా నిలిచారని అన్నారు. అదేవిధంగా నాన్న బాల కొమరయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబాన్ని పార్టీ తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటానని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు శ్రీరామ్ రెడ్డి, చేన్నబోయిన వెంకట్ నారాయణ, మేక దేవరాజ్, మేక రవి, బంటు వెంకన్న,వల్లంపట్ల వెంకన్న, దుగ్గే జానయ్య, బంటు రామకృష్ణ,బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక వాతావరణంలో యాగశాల ప్రారంభం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు



సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా మే 31 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని మార్కండేయ కాలనీలో ఉన్న శ్రీ ధర్మశాస్త్ర గోశాలలో ఆదివారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గోశాలలో నిర్వహించిన హోమం, ప్రత్యేక పూజలు, వేదమంత్రోచ్ఛారణల మధ్య నూతనంగా నిర్మించిన యాగశాలను ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికి ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందజేశారు.యాగశాల ప్రారంభానంతరం ప్రత్యేక హోమ కార్యక్రమాల్లో పాల్గొన్న విజయరమణ రావు రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, వ్యవసాయాభివృద్ధి, గో సంరక్షణ, సమాజ శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం గోశాలను సందర్శించి అక్కడ ఉన్న గోవులకు మేత అందిస్తూ గోసేవలో పాల్గొన్నారు. గోవుల మధ్య కొంతసేపు గడుపుతూ వాటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. గోసేవ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో అత్యంత పవిత్రమైనదని పేర్కొంటూ గోశాలలు ధార్మిక, సామాజిక సేవా కేంద్రాలుగా నిలుస్తున్నాయని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోమాత సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, గోశాలల అభివృద్ధికి ప్రభుత్వం కూడా ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సమాజంలో సేవాభావంతో గోశాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందిస్తూ, భవిష్యత్తులో గోశాల మరింత అభివృద్ధి చెందేందుకు అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గోశాలలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు.గోశాల నిర్వాహకులు మాట్లాడుతూ గోమాతల సంరక్షణతో పాటు ధార్మిక కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నూతన యాగశాల ఏర్పాటుతో వివిధ హోమాలు, యజ్ఞాలు, ప్రత్యేక పూజలను మరింత విస్తృతంగా నిర్వహించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, గోశాల నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు..

# ఉత్సాహభరితంగా కాంగ్రెస్ సేవాదళ్ పండుగ నిర్వహణ

### వరంగల్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్



హనుమకొండ, మే 31: దేశభక్తి భావాలను పెంపొందిస్తూ, రాజ్యాంగ విలువలను ప్రజల్లో మరింత బలపరిచే లక్ష్యంతో వరంగల్ కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ జిల్లా కేంద్రంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాల మేరకు, ప్రతి నెల నిర్వహించే కార్యక్రమంలో భాగంగా.., ఆదివారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపనలో పాల్గొన్నారు. అనంతరం మోహన్ గౌడ్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వేచ్ఛ లభించిందని, వారి ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు. కాంగ్రెస్ సేవాదళ్ దేశభక్తి, సేవా భావం, సామాజిక బాధ్యతలను ప్రజల్లో పెంపొందించే లక్ష్యంతో నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. యువత దేశ చరిత్రను తెలుసుకొని రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. జాతీయ పతాకం దేశ ఐక్యతకు, సమగ్రతకు ప్రతీక అని, దాని గౌరవాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయుల సేవలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు, యువజన ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం దేశభక్తి నినాదాలు, జాతీయ గీతాలాపనల మధ్య ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ వైస్ ప్రెసిడెంట్ అరుణ, నాయకులు రామ్ సింగ్, యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సల్లంగా సూడో పోచమ్మ తల్లో అంటూ కదిలిన పెర్కపల్లె

### ప్రతి గడప నుండి బోనం ఎత్తుకొని అమ్మవారికి నైవేద్యంతో మొక్కులు చెల్లించిన గ్రామస్తులు

### సర్పంచ్ పోతరాజు భవిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు

సైదాపూర్ ((వాయిస్ టుడే) :సల్లంగా సూడో పోచమ్మ తల్లో అంటూ కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం పెర్కపల్లి గ్రామంలో సర్పంచ్ పోతరాజు భవిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ తల్లికి పెద్ద ఎత్తున బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి గడప నుండి మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని డప్పు చప్పుళ్ళు,శివసత్తుల పూనకాల మధ్య గ్రామ శివారులోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ బోనాల కార్యక్రమంలో చిన్న పెద్ద తేడా లేకుండా బంధువుల రాకతో ప్రతి ఇల్లు కళకళలాడింది. పోచమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా జరుగుతున్న బోనాల కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామస్తులకు ప్రతి ఒక్కరికి సర్పంచ్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతరాజు భవిత శ్రీనివాస్,ఉపసర్పంచ్ పరమేశ్వర్,వార్డ్ సభ్యులు పోతరాజు రేణుక శ్రీనివాస్, జక్కోజు సుదర్శన్,పోతరాజు రజిత సుధాకర్,కాశవేణి రవీందర్,తిప్పని కవిత రాజయ్య,పిల్లి కొమురయ్య,పోతరాజు లక్ష్మి సాయిబాబా,గ్రామస్థులు ముత్యాల మల్లేష్ యాదవ్,పోతరాజు శ్రీనివాస్,శంకర్,భద్ర శ్రీను,పోతరాజు సదాశివ,వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు జక్కోజు బుచ్చయ్య,జక్కోజు కుమార్,కానుగంటి బుచ్చయ్య ,జక్కోజు రామ్మూర్తి,తిప్పని దేవయ్య,తిప్పని సురేష్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**